



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు

# దారేది..

### నేడు, రేపు టీడీపీ - జనసేన నిరసనలు

**సైకో సర్కారు మొద్దునిద్ర వదిలించాలన్న లోకేష్**


అమరావతి: గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది... పేరుతో రెండు రోజుల పాటు నిరసనలు చేపట్టాలని తెదేపా, జనసేన పిలుపునిచ్చాయి. బాహుబలిలో కుంతల రాజ్యం చూశాం. సైకో జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ అంతా గుంతల రాజ్యమైంది. అధ్వాన్నస్థితిలో ఉన్న రోడ్లపై ప్రయాణం నరకంగా మారింది. టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో మీ ప్రాంతాల్లో ఉన్న గుంతలు, అధ్వాన రోడ్ల ఫొటోలు, వీడియోలు తీసి

**#GunthalaRajyamAP, #WhyAPHatesJagan**

హ్యాష్‌ట్యాగ్ లతో వివరాలు రాసి సోషల్ మీడియాలో పోస్టు చేయండి. సైకో సర్కారు మొద్దునిద్ర వదిలించండి అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎక్స్(ట్విట్టర్)లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెండు పార్టీలు పిలుపునిచ్చాయి.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

ముడుపుల కోసం రాజకీయ కక్షలకోసం పరిశ్రమలపై దాడులు వేధింపులకు పాల్పడుతున్నారు. అలాగే కరెంట్ టారిఫ్ బారాలు కరెంట్ కోతలు పెరిగాయి. దీనితో రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు రాక ఉద్యోగాలు లేక అటు యువతతో పాటు రాష్ట్రం భవిష్యత్ అంధకారంలోకి నెట్టింది. కొత్త పరిశ్రమలు దేవుడెరుగు ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. దీనితో లక్షలాది మంది యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు.

– నారా చంద్రబాబునాయుడు


ప్రతిభ గల విద్యార్థినులకు ఎన్‌టీఆర్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్ డిసెంబర్ 17న అర్హత పరీక్ష 3

ఏపీలో కుంభకోణాలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచింది: పురందేశ్వరి 3

ఏపీ మరో బీహార్‌గా మారకముందే ప్రజలు మేలుకోవాలి
సీబీఎన్ విజన్-2047 ఫోరమ్ ప్రారంభ కార్యక్రమంలో కొల్లు రవీంద్ర 6


# టీడీపీ-జనసేన ప్రభుత్వంతోటే బీసీలకు బంగారు భవిత

## బీసీలను ఓటు యంత్రాలుగా మోసం చేస్తున్న జగన్‌రెడ్డి

### బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై అఖిలపక్ష సమావేశంలో నేతల ఆగ్రహం



- ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి బీసీల జపం: అచ్చెన్నాయుడు
- బీసీల అభ్యున్నతే ప్రధాన అజెండాగా టీడీపీ-జనసేన మేనిఫెస్టో: కొల్లు రవీంద్ర
- టీడీపీ-జనసేన అధికారంలోకి రావాలి: సీపీఐ రామకృష్ణ
- జగన్మోహన్‌రెడ్డి ముమ్మాటికీ బీసీల ద్రోహి: పోతిన మహేష్
- టీడీపీ ఎప్పుడూ బీసీల పక్షమే: బుద్దా వెంకన్న
- టీడీపీతోనే బీసీల అభివృద్ధి: నాగుల్ మీరా

2




వైసీపీ నేతలు కొట్టేసిన లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడానికే..

## జగన్‌రెడ్డి కట్టుకథలు

- ఆనంద్‌బాబు

5



స్కిల్ కేసులో అవినీతి తేల్చలేక.. విరాళాల సొమ్ములో బొక్కలు వెతుకుతున్నారు: బొండా

4

## జగన్, కరువు కవల పిల్లలు: లోకేష్

రైతులను నిర్లక్ష్యం చేసిన జగన్ పనైపోయిందని వ్యాఖ్య

ఐరన్ లెగ్ జగన్‌ను రాష్ట్రమంతా ద్వేషిస్తోందంటూ ట్వీట్

అమరావతి: ఏపీ సీఎం జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్-కరువు కవల పిల్లలు అని వ్యాఖ్యానించారు. జగన్ ఎక్కడుంటే కరువు అక్కడుంటుందని ఎద్దేవా చేశారు. రైతులను నిర్లక్ష్యం చేసిన జగన్ పనైపోయింది అని స్పష్టం చేశారు. ఐరన్ లెగ్ జగన్‌ను రాష్ట్రమంతా ద్వేషిస్తోందని లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కాగా, విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1,650 కోట్లు తక్షణమే విడుదల చేయాలంటూ సీఎం జగన్‌కు లోకేష్ లేఖ రాశారు. ఫీజు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని స్పష్టం చేశారు. అంతేకాదు, కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్యాసంవత్సరం పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని వెల్లడించారు. ఇప్పుడు కొత్తగా విద్యార్థి-తల్లి జాయింట్ అకౌంట్ అంటూ మెలికపెట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని లోకేశ్ తన లేఖలో పేర్కొన్నారు.



## ఓటర్ లిస్ట్ కన్నా అక్రమ కేసుల లిస్టే పెద్దగా ఉంది

### జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ధూళిపాళ్లపై తప్పుడు కేసులు: అచ్చెన్నాయుడు

అమరావతి: రాష్ట్రంలో ఓటర్ లిస్ట్ కన్నా జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల లిస్టు ఎక్కువగా ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు మండిపడ్డారు. నాలుగున్నరేళ్లుగా టీడీపీ నేతలపై వందలాది అక్రమ కేసులు పెట్టి ఏం సాధించారు, ఇంకా కేసులు పెట్టి ఏం పీకుతారు?

- మిగతా 3లో..



## హడావుడిగా ఆన్‌లైన్‌లో జీవోలు!

అమరావతి: జీవోలను ఆన్‌లైన్‌లో ఉంచే అంశంపై హైకోర్టు వ్యాఖ్యలతో జగన్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. జీవోలన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్ని శాఖలకూ జీఏడీ ఆదేశాలు జారీ చేసింది. ఇన్నాళ్లూ గోప్యంగా ఉంచిన జీవోలన్నీ ప్రభుత్వ శాఖలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాయి. శుక్రవారం ఒక్క రోజే 1,210 జీవోలు అప్‌లోడ్ చేశారు. ఇప్పటివరకు గోప్యంగా ఉంచిన జీవోలన్నీ హడావిడిగా అప్‌లోడ్ చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం జీవోలను ఆన్‌లైన్‌లో ఉంచటం లేదంటూ దాఖలైన వ్యాజ్యాలపై ఇటీవల రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సందర్భంగా జీవోలు ఆన్‌లైన్‌లో ఉంచేందుకు అభ్యంతరం ఎందుకని హైకోర్టు సీజే ప్రశ్నించారు. జీవోల గోప్యతపై పలు ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలయ్యాయి.

# టీడీపీ-జనసేన ప్రభుత్వంతోటే బీసీలకు బంగారు భవిత

విజయవాడ: రాష్ట్రం మొత్తాన్ని సొంత సామాజిక వర్గం చేతుల్లో పెట్టి, బీసీలకు రాజ్యాధికారం కల్పించా, సామాజిక న్యాయం చేశా అంటూ జగన్ రెడ్డి కల్లబొల్లి కబుర్లు చెప్పటం అత్యంత దుర్మార్గమని బీసీ నేతలు ధ్వజమెత్తారు. బీసీల నిధులు లాక్కుని, అధికారం మాత్రం సొంత వారికి కట్టబెట్టి పెత్తనం చెలాయిస్తూ అదే మీ బతుకు అనేలా జగన్ రెడ్డి వెక్కిరిస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను జగన్‌రెడ్డి ఓటు యంత్రాలుగా మాత్రమే చూస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ-జనసేన ప్రభుత్వంతోటే బీసీలకు బంగారు భవిత అన్నారు. బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం పేరిట విజయవాడలో శుక్రవారం టీడీపీ అధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న టీడీపీ, జనసేన, సీపీఐ, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బుద్దా వెంకన్న సభాధ్యక్షుడిగా, టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి నిర్వహణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.



### ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి బీసీల జపం: అచ్చెన్నాయుడు

కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..కుంభకర్ణుడు గాఢ నిద్ర వదిలినట్లు ఎన్నికల సమయంలో జగన్ నిద్రలేచి బీసీల జపం చేస్తున్నాడన్నారు. బీసీల ఓట్లను తొలగించి, వారి పథకాల్లో కోత పెట్టేందుకే కులగణన పేరుతో వైసీపీ ప్రభుత్వం సర్వే చేయిస్తోందని విమర్శించారు. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు స్వతంత్ర భారత దేశంలో బీసీలంటే కేవలం పల్లకీ మోసే కార్మికులుగా మాత్రమే ఉన్నారన్నారు. బీసీలకు ఎన్టీఆర్ రాజకీయంగా అవకాశాలిచ్చారు. బలహీనవర్గాల వారు బలవంతులవ్వడమే లక్ష్యంగా ప్రోత్సహించారు. చదువుల కోసం స్కూళ్లు పెట్టారు. రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఉద్యోగావకాశాలు కల్పించి ఎదిగేందుకు అండగా నిలిచారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను మళ్లీ వారి పల్లకీ మోసే కూలీలుగా మారుస్తున్నాడు. రాజకీయ రిజర్వేషన్లు రద్దు చేశాడు. ప్రభుత్వ అరాచకాలు, అక్రమాలను ప్రశ్నించిన బీసీలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. దాడులు చేస్తున్నారు. ఇలాంటి జగన్‌రెడ్డికి సామాజిక న్యాయంపేరుతో యాత్రలు చేసే అర్హత ఉందా? విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిల ప్రమేయం, అనుమతి లేకుండా రాష్ట్రంలోని ఏ బడుగు బలహీన వర్గానికి చెందిన మంత్రైనా చిన్న ఫైలుపై సంతకం చేయగలడా అని ప్రశ్నించారు. నాలుక గీసుకోవటానికి కూడా పనికిరాని పదవులు బీసీలకిచ్చాడు. బీసీలను అవహేళన చేసేలా ఇచ్చిన పదవులపై ప్రతీ ఒక్కరూ కళ్లు తెరవాలి. బీసీగా పుట్టిన పాపానికి ద్వారకా తిరుమల రావును డీజీపీ కాకుండా అడ్డుకున్నారు. సీనియారిటీలో ఎక్కడో కింద ఉన్న సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని డీజీపీని చేశారు. బీసీల కోసం బీసీ భవన్స్,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి టీడీపీ భూములిచ్చి, నిదులు మంజూరు చేస్తే జగన్‌రెడ్డి ఎందుకు వాటిని నిలిపివేశాడో సమాధానం చెప్పాలి. టీడీపీ-జనసేన కలిసి ప్రతి కులానికి న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లబోతున్నాం. టీడీపీ కట్టిన 2.62 లక్షల టిడ్కో ఇళ్లు పేదలకు పంచకుండా జగన్ పాడుబెడుతున్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏపీలో 70మంది బీసీలను హత్య చేశారు. పదిహేనేళ్ల బీసీ పిల్లాడిని నోట్లో పేపర్లు కుక్కి, పెట్రోల్ పోసి తగులబెట్టేస్తే ప్రశ్నించలేరు, మరో బీసీ నేతను నడిరోడ్డుపై పీక కోసి చంపేస్తే నోరెత్తలేని బీసీ మంత్రులు ఉండి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు మళ్లీ బతికి బట్ట కట్టాలంటే తెలుగుదేశంపార్టీ ఒక్కటే ప్రత్యామ్నాయమన్నారు. నా ఎత్తు, బరువు గురించి మాట్లాడడంపై ఉన్న శ్రద్ధ బీసీల సమస్యలపై ఈ బీసీ మంత్రులు పెట్టడం లేదు. తలకిందులుగా తపస్సు చేసినా.. నా పర్సనాలిటీ వారికి రాదు అని ఎద్దేవా చేశారు. వెంటిలేటర్‌పై ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బీసీలంతా ఏకమై త్వరలోనే పాతిపెట్టడం తథ్యమన్నారు.

### బీసీల అభ్యున్నతే ప్రధాన అజెండాగా మేనిఫెస్టో: కొల్లు రవీంద్ర

మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డికి రాష్ట్రంలోని బీసీలను ఏవిధంగా అణచివేయాలి అనే ఆలోచన తప్ప మరో పని లేకుండా పోయింది. చట్ట సభల్లో ప్రశ్నిస్తున్నందుకు అచ్చెన్నాయుడిని జైల్లో పెట్టారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు రద్దు చేసి రాజకీయంగా ఎదగనీయకుండా చేశారు. అయ్యన్న పాత్రుడిపై రేప్ కేసుపెట్టారు. బుద్దా వెంకన్నపై హత్యాయత్నం చేశారు. అన్ని రకాలుగా బీసీలపట్ల జగన్‌రెడ్డి వివక్ష చూపుతూనే ఉన్నారు. అందుకే 54 సాధికార సమితుల్ని ఏర్పాటు చేశాం. ప్రతి కులం గురించి పరిశోధించి, వారి స్థితిగతుల్ని తెలుసుకుని ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. బస్సు యాత్రలు చేస్తున్న మంత్రుల్ని, ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తున్నా.. పదిహేనేళ్ల బాలుడిపై పెట్రోల్ పోసి చంపేస్తే ప్రశ్నించలేని మంత్రులు ఎవరికోసం బస్సు యాత్రలు చేస్తున్నారు? ప్రతి కులం నుండి వారి సమస్యలు తెలుసుకుంటాం. బీసీల అభ్యున్నతే ప్రధాన అజెండా గా టీడీపీ- జనసేన మేనిఫెస్టో ఉంటుందని స్పష్టంచేశారు. బీసీలను ఓట్లు అడిగే నైతిక అర్హత కూడా వైకాపానేతలు కోల్పోయారన్నారు. బీసీల దమ్ము ఏంటో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈ ముఖ్యమంత్రికి తెలిసొచ్చేలా చేద్దామన్నారు. వైసీపీకి బీసీలు బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

### టీడీపీ-జనసేన అధికారంలోకి రావాలి: సీపీఐ రామకృష్ణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ.. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. విదేశీ విద్య లాంటి విద్యా పథకాలు దూరం చేశారు. సామాజికంగా ఎదగాల్సిన వర్గాలను అణగదొక్కి సామాజిక అన్యాయానికి పాల్పడుతూ.. సామాజిక న్యాయం అంటూ బస్సు యాత్రలు చేస్తున్నారు. ఇంతకన్నా ద్రోహం మరోటి ఉంటుందా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి మళ్లీ రావాలని ఎవరూ కోరుకోవడం లేదు. కానీ, మళ్లీ జగన్ ఎందుకు రాకూడదు అంటూ సభలు పెట్టి ప్రజల్ని మభ్యబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే బతకడం కష్టం. బీసీ ఎస్సీ ఎస్టీలకు అధికారమిచ్చి, పెత్తనం మాత్ర రెడ్ల చేతుల్లో పెట్టారు. ఏ ఎమ్మెల్యే గానీ, మంత్రి గానీ రెడ్ల ఆమోదం లేకుండా చిన్న ఫైలుపై కూడా సంతకం చేసే పరిస్థితి లేదు. నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి ముఠా అభివృద్ధి చెందిందే తప్ప.. బీసీ వర్గాలు అభివృద్ధఇ చెందలేక పోయారు. టీడీపీ - జనసేన అధికారంలోకి రావాలని కోరుకుంటున్నానని, అయితే చట్ట సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం కమ్యూనిస్టులకు కూడా రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

### టీడీపీ ఎప్పుడూ బీసీల పక్షమే: బుద్దా వెంకన్న

జగన్ ప్రభుత్వం బీసీలను చూసి ఓర్వలేకపోతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపరిచేందుకు బీసీలు ఇచ్చే విలువైన సూచనలు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏ గట్టున ఉంటాయో, తెలుగుదేశం అదే గట్టున ఉంటుంది. బీసీల మీటింగ్‌కు సమావేశ మందిరం ఇవ్వకుండా ఫంక్షన్ హాల్ ఓనర్లను ప్రభుత్వం భయపెట్టిందని ఆరోపించారు. చంద్రబాబు చేస్తున్న పోరాటానికి హనుమంతుడిలా వెంట ఉండి సాయపడుతున్నందున ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడికి గద బహూకరించాం. ఉత్తరాంధ్ర నుంచి ఇటు చిత్తూరు వరకు వైసీపీ శ్రేణులను తరిమి తరిమి కొడతాడని ఆయనకు గద ఇచ్చామని వెంకన్న ఉద్ఘాటించారు.

### టీడీపీతోనే బీసీల అభివృద్ధి: నాగుల్ మీరా

టీడీపీ నాయకులు నాగుల్ మీరా మాట్లాడుతూ.. బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించి, చైతన్యవంతుల్ని చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది, ఎన్టీఆర్, చంద్రబాబుది మాత్రమే. వెనుక బడిన వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మారు.. చేసి చూపించారు. కార్పొరేషన్లు పెట్టిన జగన్ రెడ్డి, వాటి ద్వారా ఎంత మందికి మేలు చేశారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు జగన్ రెడ్డి ప్రత్యేక టీంను పెట్టినట్లున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్మోహన్ రెడ్డి ముమ్మాటికీ బీసీల ద్రోహి: పోతిన మహేష్

జనసేన పార్టీ విజయవాడ టౌన్ అధ్యక్షులు పోతిన మహేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను కుదించిన జగన్ రెడ్డి.. బస్సు యాత్రలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు సాధించుకోవడానికి పోరాటం చేయాలి. బీసీలకు 56 కార్పొరేషన్లు పెట్టినా, రూపాయి నిధులు ఇవ్వలేదు. విదేశీ విద్య లాంటి 30 పథకాలు రద్దు చేసి ఏం ఉద్ధరించారు? సామాజిక వర్గాల గొంతు కోస్తూ.. సామాజిక న్యాయం అంటూ దగా చేస్తున్నారు. నవరత్నాల పేరుతో జగన్ రెడ్డి నయా మోసానికి తెరలేపాడు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. బీసీలకు కేటాయించిన నిధుల్ని ఇతరుల కోసం ఖర్చు చేయడమేంటి? రూ. 75వేల కోట్ల నిధులు దారి మళ్లించడం దుర్మార్గం కాదా? చేనేతలు, మత్స్యకారులు, రజకులు, నాయీ బ్రాహ్మణులకు జగన్ రెడ్డి చేసినంత ద్రోహం ఎవరూ చేయలేదు. కులగణన పేరుతో ఎన్నికలకు ముందు మోసానికి తెరలేపాడు. కులగణన గురించి మాట్లాడుతున్న జగన్ రెడ్డి, నాలుగున్నర సంవత్సరాల పాటు ఏం చేశాడు? ఎన్నికలపై ఉన్న శ్రద్ధ.. బీసీల బతుకుల్ని మార్చడంపై లేదు. తప్పుడు కేసులపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేకుండా పోయిందని మండిపడ్డారు.

టీడీపీ బీసీ సాధికార సమితి జోనల్ కో-ఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ.. జగన్ రెడ్డికి తప్పుడు కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి చేయడం అనేది తెలియదన్నారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, యనమల లాంటి నాయకులపై హత్యాయత్నం కేసులు పెట్టడమే కాకుండా.. అయ్యన్న లాంటి నేతపై అత్యాచారం కేసులు పెట్టడం జగన్ రెడ్డి అరాచకానికి పరాకాష్ట అన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా.. వచ్చే ఎన్నికల్లో జనం తొక్కిపెట్టడం తథ్యమన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరబ్రహ్మం మాట్లాడుతూ... గతంలో రాజులుగా బతికిన స్వర్ణకారులు నేడు కూలీలుగా మారిపోయారన్నారు. కార్పొరేట్ వ్యాపారులు వచ్చాక వృత్తి ప్రమాదంలో పడింది. వృత్తిపై ఆధారపడిన వారికి న్యాయం చేయాలి. వడ్రంగి పని చేసుకునే వారికి షాపులు అద్దెకు దొరకడం లేదు. పంచవృత్తుల వారికి కామన్ వర్క్ షెడ్స్ ఏర్పాటు చేయాలి. వృత్తి పనులు చేసే వారికి మెరుగైన శిక్షణ కల్పించి, ఆదాయం పెరిగేలా తోడ్పాటు అందించాలన్నారు.

నగరాల సంఘం నాయకులు నాబోతు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం దూరమేమీ కాదన్నారు. 50 శాతం రిజర్వేషన్లు అని చెప్పే జగన్ రెడ్డి పదవులు, పనుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు. బీసీలు అభివృద్ధి చెందాలంటే పదవులు దక్కించుకోవాలి. ఆర్థికంగా స్థిరపడాలి అందుకు ప్రభుత్వాతు తోడ్పాటు అందించాలన్నారు.

గౌడ సంఘం నాయకులు జోగి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాల తర్వాత కూడా బీసీలు రాజ్యాధికారం కోసం పాకులాడాల్సిన పరిస్థితి ఉండటం దుర్మార్గమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికాం మెరుగుపడినపుడే అభివృద్ధి సాకారమవుతుంది. రాజకీయ పార్టీలు కులాన్ని అభివృద్ధి చేసేలా ప్రోత్సాహకాలు, తోడ్పాటు అందించాలి. బీసీల జనాభా లెక్కలు తేలితేనే అసలైన లబ్ధి అందుతుందన్నారు.

యాదవ సంఘం నాయకులు.. మూల కోటయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడటం మాని గొర్రెలు,మేకలకోసం పోరాడే పరిస్థితి రావటం దారుణమన్నారు. బీసీ కార్పొరేషన్లను జగన్‌రెడ్డి నాశనం చేశాడు. ఒక్క కార్పొరేషన్ ద్వారా కూడా రూపాయి రుణం ఇవ్వలేదు. పైసా ప్రయోజనం కల్పించలేదన్నారు.

నగరాల సంఘం నాయకులు బాయిన శేఖర్ బాబు మాట్లాడుతూ.. బీసీల్లోని చాలా కులాలు అసలు ప్రపంచానికే తెలియవన్నారు. ఉన్నారో లేరో అన్న పరిస్థితి ఉంది. అలాంటి వారిని గుర్తించేందుకు జనగణన జరగాలి. తద్వారా నిధులు ఇవ్వాలి. అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు.

రజక సంఘం నాయకులు వలివేటి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మనిషి పుట్టుక నుండి చనిపోయే వరకు రజకులతో సంబంధం ఉంటుందన్నారు. కానీ వారి అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకునే చర్యలు శూన్యం. జగన్ రెడ్డి పాలనలో రజకుల హక్కులను నాశనం చేశాడు. అధికారాలు లాక్కున్నాడు. దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. రజకులను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్‌ను పట్టించుకోవటం లేదు.

వడ్డెర సంఘం నాయకుడు గంజి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజకీయంగా అధికారాలు దక్కించుకోవడం ద్వారానే మా కులం బాగుపడుతుందన్నారు. క్వారీల్లో అవకాశాలు కల్పించాలి. దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి. ప్రమాదాల్లో మరణించిన వారికి బీమా కల్పించాలని కోరారు.

తూర్పుకాపు సంఘం నాయకులు సారేపల్లి సత్యన్నారాయణ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతులుగా నిలిచిపోయిన తూర్పు కాపులకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్నారు. ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకురాలు నూకాలమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు కోట్లకు పైగా బీసీ జనాభా ఉన్నట్లు తెలుస్తోంది.. కానీ ఆ మేరకు రాజకీయ అవకాశాలు ఎక్కడ అని ప్రశ్నించారు. బీసీ సబ్ ప్లాన్ నిర్వీర్యం చేశారు. కార్పొరేషన్లు నాశనం చేశారు. రిజర్వేషన్లు కుదించారు. ప్రజాప్రతినిధులుగా ఎదగనీయకుండా తొక్కిపెడుతున్నారు. బీసీ మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలకు అంతు లేకుండా పోతోంది. రాజకీయంగా అవకాశాలు కల్పించాల్సింది పోయి.. అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు సూరిబాబు మాట్లాడుతూ.. గతంలో కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, ఆదరణతో పరికరాలు, సంగీత కాలేజీల్లో శిక్షణ అందేవన్నారు. ప్రస్తుతం అన్నీ నిలిచిపోయాయి. అభివృద్ధిని నాశనం చేసి అడుక్కుతినే పరిస్థితి కల్పించారు. దేవాలయాల్లో

## ఏపీలో కుంభకోణాలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచింది: పురందేశ్వరి

- రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంసక రాజకీయాలు నడుస్తున్నాయని విమర్శ
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాయని స్పష్టీకరణ



నెల్లూరు: ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రత్యేక దృష్టి పెట్టిందని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి వెల్లడించారు. నెల్లూరులో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, జగన్ ప్రభుత్వం చేసిన కొద్దో గొప్పో పనులన్నీ కేంద్రం నిధులతోనే అని స్పష్టం చేశారు. అయినా పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఏపీ రోడ్లపై సోషల్ మీడియాలో జోకులు వేసుకుంటున్నారని తెలిపారు. రైతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పురందేశ్వరి ఆరోపించారు. రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంస రాజకీయాలు నడుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాయని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## ధర్మారెడ్డి ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నా: వెంకటరమణారెడ్డి

నెల్లూరు: తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డిపై టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. బహిరంగ చర్చకు సిద్ధమని ధర్మారెడ్డి చేసిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానన న్నారు. సమయం, వేదిక ఎప్పుడు చెప్పినా తాను సిద్ధమని వెంకటరమణారెడ్డి స్పష్టంచేశారు. శుక్రవారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఒక దొంగని.. ఆయనకు అర్హత లేదని తెలిసినా.. ఈవోగా నియమించారని విమర్శించారు. ఢిల్లీ కేంద్రంగా రక్షణశాఖలో ఎస్టేట్ ఆఫీసర్‌గా పనిచేశారని, ధర్మారెడ్డిది మున్సిపాలిటీలో సర్వేయర్ స్థాయి మాత్రమేనని అన్నారు.

ముఖ్యకార్యదర్శి స్థాయి తనకుందని ధర్మారెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు. సీనియర్ ఐఏఎస్‌లకే టీటీడీ ఈవోగా అర్హత ఉంటుందని, ఐఏఎస్ కాని ధర్మారెడ్డి.. టీటీడీ ఈవోగా ఎలా అర్హులని ప్రశ్నించారు. ధర్మారెడ్డి కోసం తిరుమలలో ఫేక్ పోస్టు సృష్టించారని, టీటీడీ ఈవోగా పనిచేసేందుకు ధర్మారెడ్డికి అర్హతే లేదన్నారు. ఢిల్లీలో జగన్‌కు బ్రోకరేజ్ చేస్తున్న ధర్మారెడ్డిని తొలగించాలని, టీటీడీ ఆర్థిక లావాదేవీలపై విచారించాలని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

# ఎస్ఐ నోటిఫికేషన్ ప్రక్రియపై స్టే విధించిన ఏపీ హైకోర్టు

- ఎత్తు అంశంలో అన్యాయం జరిగిందంటూ కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు
- గతంలో అర్హత సాధించిన వారిని ఇప్పుడు అనర్హులు అంటున్నారని పిటిషన్

అమరావతి: పోలీస్ విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ ప్రకియ నిలుపుదల చేస్తూ ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. నియామకాల్లో అన్యాయం జరిగిందని పలువురు ఎస్సై ఉద్యోగ అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. బాధితుల తరఫున ప్రముఖ న్యాయవాది,జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రావణ్ ఏపీ హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎత్తు అంశంలో తమకు అన్యాయం జరిగిందని ఓ పిటిషనర్ కోర్టుకు విన్నవించాడు. ఎత్తు అంశంలో గతంలో అర్హులైన వారిని ఇప్పుడు అనర్హులుగా ప్రకటించారని వివరించాడు. ఎస్ఐ నియామక ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టును కోరాడు.

ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ధర్మాసనం... గతంలో అర్హులైన వారు ప్రస్తుతం అనర్హులు ఎలా అవుతారని నియామక బోర్డును ప్రశ్నించింది. అనంతరం పిటిషనర్



వాదనతో ఏకీభవిస్తూ ఎస్ఐ నోటిఫికేషన్ పై స్టే విధించింది.

# డిసెంబరు 4 నుంచి వివిధ బ్యాంకుల సమ్మె

**బ్యాంకుల్లో శాశ్వత సిబ్బంది నియామకాలు జరపాలని డిమాండ్**
**ఔట్ సోర్సింగ్ సేవలకు స్వస్తి పలకాలంటున్న బ్యాంకు ఉద్యోగ సంఘాలు**

న్యూఢిల్లీ: దేశంలోని వివిధ బ్యాంకులు సమ్మె కార్యాచరణకు సిద్ధం అవుతున్నాయి. డిసెంబరు 4 నుంచి 11 వరకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె జరగనుంది. ఈ మేరకు అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం నోటీసులు జారీచేసింది. బ్యాంకుల్లో తగినంత మంది శాశ్వతసిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సేవలకు స్వస్తి పలకాలన్నది బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్. తాత్కాలిక ఉద్యోగుల వల్ల బ్యాంకు ఖాతాదారుల కీలక సమాచారం ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని బ్యాంకు ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.

డిసెంబరు 4న ఎస్బీఐ,పీఎన్బీ, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ సమ్మె చేయనున్నాయి. డిసెంబరు 5న బ్యాంక్ ఆఫ్ ఇండియా,బ్యాంక్ ఆఫ్ బరోడా... డిసెంబరు 6న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేయనున్నారు. డిసెంబరు 7న యూకో బ్యాంక్, ఇండియన్ బ్యాంక్... డిసెంబరు 8న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర... డిసెంబరు 11న ప్రైవేటు బ్యాంకుల ఉద్యోగులు సమ్మెకు దిగనున్నారు.

## కప్పు మనదే: తలైవా రజనీ



చెన్నయ్: తమిళ సూపర్‌స్టార్ రసనీకాంత్ క్రికెట్‌కు వీరాభిమాని అన్న విషయం అందరికీ తెలిసిందే! సినిమాలతోపాటు క్రికెట్ గురించి, తనకు ఇష్టమైన క్రికెటర్ల గురించి అప్పుడప్పుడు మాట్లాడుతుంటారు. భారత్–న్యూజిలాండ్ సెమీ ఫైనల్స్ మ్యాచ్‌కు కుటుంబ సమేతంగా వెళ్లి సందడి చేశారు. వరల్డ్ కప్ ఫైనల్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. ఈసారి ప్రపంచకప్ వందశాతం భారత్‌కే వస్తుందని ధీమాగా చెప్పారు. అలాగే సెమీఫైనల్స్‌లో రికార్డులు సృష్టించిన కోహ్లీ, షమీలకు తలైవా శుభాకాంక్షలు చెప్పారు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ గురించి రజనీకాంత్ మాట్లాడుతూ ఆట మొదలైన కాసేపటి వరకూ కాస్త టెన్షన్ పడ్డాం.

ఒక్కో వికెట్ పడేకొద్దీ పరిస్థితి మనకు అనుకూలంగా మారింది. మొదటి గంటన్నర మాత్రం చాలా ఆందోళనగా అనిపించింది. జైలర్ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న రజనీకాంత్ ప్రస్తుతం టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అలాగే ఆయన కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో'లాల్ సలామ్' చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం విడుదల కానుంది.

### ప్రతిభ గల విద్యార్థినులకు ఎన్‌టీఆర్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్

## డిసెంబర్ 17న అర్హత పరీక్ష

ఎన్‌టీఆర్ విద్యాసంస్థలు గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గర్ల్స్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ టెస్ట్ (జీఈఎస్‌టీ) ఈ సంవత్సరం డిసెంబర్ 17న నిర్వహించనున్నట్లు ఎన్‌టీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలియచేశారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన మొదటి 25 మంది బాలికలకు ఎన్‌టీఆర్ విద్యాసంస్థల ద్వారా ఉపకారవేతనం అందజేస్తారు. ఈ క్రమంలో మొదటి 10 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు 5 వేల రూపాయల చొప్పున, తరువాతి 15 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు 3 వేల రూపాయల చొప్పున ఎన్‌టీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసే వరకు ఇస్తారు. ఈ సదవకాశాన్ని 10వ తరగతి చదువుతున్న బాలికలందరూ వినియోగించు కోవలసినదిగా కోరారు. ఆసక్తి గల విద్యార్థినులు వెబ్‌సైట్ www.ntrcollegeforwomen.education లో 18.11.2023 నుండి 15.12.2023 వరకు నమోదు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు 7660002627/28 మొబైల్ నంబర్లను సంప్రదించాలి.


## ఓటర్ లిస్ట్ కన్నా అక్రమ కేసుల లిస్టే పెద్దగా ఉంది : అచ్చెన్నాయుడు

*(మొదటి పేజీ తరువాయి)*

పాడిరైతుల ప్రగతికి కృషిచేసే నరేంద్ర.. రైతులపైనే దాడి చేయించారంటే ప్రజలు నమ్ముతారా? సంఘం డెయిరీని అక్రమించుకోవాలని ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసింది. అది ఫలించకపోవడంతోనే దింపుడు కళ్ళం ఆశలా రైతులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. జగన్‌రెడ్డి... మీకు ఇంకా 5 నెలలే ఉంది ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రం నుంచి తన్ని తరుముతారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### ధూళిపాళ్ల నరేంద్రపై హత్యాయత్నం కేసు

గుంటూరు: పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పై హత్యాయత్నం కేసు నమోదైంది. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురం వాసి ముసునూరి రాము ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీన సంగం డెయిరీ వద్ద తమపై దాడి చేశారని ఫిర్యాదు చేశారు. పాల విక్రయానికి సంబంధించి బోనస్ 14శాతం ఇవ్వలేదని రాము ఆందోళన వ్యక్తం చేశాడు. మాట్లాడదామని డెయిరీ వద్దకు పిలిచి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దాడిలో తమ మూడు కార్లు ధ్వంసం అయ్యాయని ఫిర్యాదు చేశారు. కర్రలు, హాకీ స్టిక్స్‌తో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రాము ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. ధూళిపాళ్ల నరేంద్రను 14వ నిందితునిగా ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు.









## స్కిల్ కేసులో అవినీతి తేల్చలేక..

# విరాళాల సొమ్ములో బొక్కలు వెతుకుతున్నారు: బొండా

- టీడీపీకి ప్రజలిచ్చిన సొమ్ముని అవినీతి సొమ్ముగా చూపే దుస్థితికి జగన్ రెడ్డి, సీఐడీ, విషపుత్రిక సాక్షి దిగజారాయి
- వైసీపీ నుంచి సాక్షికి వెళ్లిన రూ. 150 కోట్ల మాటేమిటని నిలదీత
- నాలుగున్నరేళ్లుగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసుని విచారిస్తున్న సీఐడీ ఏమీ తేల్చలేక టీడీపీకి వచ్చిన విరాళాలపై పడింది
- టీడీపీ కార్యాలయానికి నోటీసులిచ్చినట్టే, వైసీపీకి వస్తున్న డబ్బు వివరాలు ఇవ్వాలని అడిగే ధైర్యం సీఐడీకి ఉందా?
- జగన్‌రెడ్డి దేశంలోనే ధనికుడైన ముఖ్యమంత్రిగా ఎలా నిలిచాడో ప్రజల ముందు వాస్తవాలు ఉంచగలరా?



అమరావతి: అవినీతి విషపుత్రిక సాక్షి తప్పుడు రాతలతో ప్రజలపక్షాన పోరాడే ప్రతిపక్షనేతల్ని తప్పుడు మనుషులుగా చిత్రీకరిస్తోందని, ఒక అబద్ధాన్ని వంద సార్లు చెప్పి నిజం చేయాలనే జగన్‌రెడ్డి, వైసీపీ ఆలోచనా విధానాన్ని సాక్షి మీడియా తూచా తప్పకుండా పాటిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. మరోపక్క సీఐడీ విభాగం జగన్ రాజకీయ కక్షసాధింపుల కోసం పని చేసే సంస్థగా దిగజారిపోయిందని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఐడీ విభాగం ఇటీవలే టీడీపీ జాతీయ కార్యాలయానికి నోటీసులు పంపిందన్నారు. ఆ నోటీసుల్లో సీఐడీకి అసలు సంబంధంలేని, అడగకూడని వివరాలు అడిగింది. తెలుగుదేశంపార్టీకి వచ్చే విరాళాల వివరాలు..ఆదాయ వ్యయాలకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు మాపార్టీ అందిస్తోంది. ఎన్నికల కమిషన్‌కు టీడీపీ ఇచ్చే వివరాలు.. వాస్తవాలు కళ్లముందు కనిపిస్తున్నా కూడా జగన్‌రెడ్డి అవినీతి పుత్రిక సాక్షి కావాలనే తెలుగుదేశంపై బురద జల్లుతోందని బొండా మండిపడ్డారు.

### జగన్ రెడ్డి, సీఐడీ, సాక్షి వాస్తవాలు గ్రహించే స్థితిలో లేవు

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన కోట్లాది రూపాయల్ని హవాలా ద్వారా టీడీపీ దారి మళ్లించిందని సాక్షి పత్రిక రాసింది. జగన్‌రెడ్డి ప్రభుత్వం.. అతని జేబు సంస్థ సీఐడీ మొత్తంగా నాలుగేళ్లనుంచి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగిందని చెబుతూ.. విచారణ జరుపుతూనే ఉన్నాయి. జగన్ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల 8 నెలలు అవుతోంది. ఇప్పటికీ వాస్తవాలు కనిపెట్టకుండా తప్పుడు ప్రచారం చేస్తే ఎలా? గతంలో 2019 ఎన్నికలకు ముందుకూడా జగన్‌రెడ్డి ఇష్టమొచ్చినట్టు మాట్లాడాడు.ఎంపరర్ ఆఫ్ కరెప్షన్ అని తప్పుడు సమాచారంతో పుస్తకాలు ముద్రించి,చంద్రబాబు 6 లక్షల కోట్లు తినేశాడని దుష్ప్రచారం చేశాడు. అధికారంలోకి వచ్చాక అధికారులతో సమావేశమై.. చంద్రబాబును జైలుకు పంపాలని... ఆయన అవినీతిని నిరూపిస్తే బహుమతులిస్తానని వారిని ప్రలోభపెట్టాడు. ఈ విధంగా ఎన్ని కుటిల రాజకీయాలు చేసినా నాలుగేళ్లలో ఏమీ నిరూపించలేకపోయాడు.. చంద్రబాబు తప్పు చేశాడని తేల్చలేకపోయాడు. తాను జైలుకెళ్లాడు కాబట్టి ఏదో రకంగా చంద్రబాబుని జైలుకు పంపాలన్న దుగ్ధతో ఆయనపై తప్పుడు కేసులు పెట్టి 52 రోజులు జైల్లో పెట్టి, తన శునకానందం తీర్చుకున్నాడు. చంద్రబాబు పైసా అవినీతికి పాల్పడలేదని తెలియడంతో చివరకు తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి వచ్చిన విరాళాల సొమ్ముని అవినీతి సొమ్ముగా చూపేందుకు పడరాని పాట్లు పడుతున్నాడు. తన అవినీతి మీడియాలో అసత్యాలతో దుష్ప్రచారానికి తెరలేపాడని బొండా విమర్శించారు.

జగన్‌రెడ్డి.. అతని అవినీతి పత్రిక సాక్షి చేసే విష ప్రచారాన్ని ఆధారాలతో సహా ఖండించడానికి మేము ఎప్పుడూ సిద్ధమే. తెలుగుదేశంపార్టీకి సభ్యత్వ రుసుముల ద్వారా, విరాళాల ద్వారా వచ్చిన సొమ్ము వివరాలు ఎన్నికల కమిషన్‌కు అందించినట్టే నేడు ప్రజలముందు పెడుతున్నాం.

2014-15లో సభ్యత్వాల ద్వారా టీడీపీకి వచ్చిన మొత్తం: రూ.53 కోట్లు సభ్యత్వం పొందిన వారు: 52,94,247 మంది.

2015-16లో ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వం తీసుకునే అవకాశం కల్పిస్తే, 1,15,477 మంది సభ్యత్వం పొందారు.

2016-17లో 60,75,031 మంది సభ్యత్వాలు పొందారు. రెండు తెలుగురాష్ట్రాల కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సభ్యత్వాలు నమోదుచేశారు. 2016-17లో సభ్యత్వాల ద్వారా తెలుగుదేశానికి వచ్చినసొమ్ము అంతా 1300బ్యాంక్ శాఖల ద్వారా వచ్చింది. తెలుగుదేశం పార్టీకి వచ్చే ప్రతిరూపాయి.. ఖర్చుపెట్టే ప్రతి పైసాకి లెక్క ఉంటుంది.

### ప్రజల సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనలు టీడీపీ చేయదు

జగన్‌రెడ్డి లాగా ప్రజల సొమ్ము కొట్టేసి, హవాలా ద్వారా విదేశాలకు తరలించి, ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరుక్కొని జైలుకెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చి, జనాల్ని వంచించి అధికారంలోకి వచ్చి.. మరలా లక్షలకోట్లు కొట్టేసే దుర్మార్గపు ఆలోచనలు టీడీపీ ఎన్నటికీ చేయదు. వైసీపీకి వేలకోట్లు రూపాయలు చందాలరూపంలో ఎటునుంచి వచ్చాయో.. ఎలా వచ్చాయో జగన్‌రెడ్డి చెప్పగలడా? తెలుగుదేశంపార్టీకి రూ.27కోట్లు తప్పుడు మార్గంలో వచ్చాయని ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కూడా న్యాయస్థానాల్లో తప్పుగా చెబుతున్నాడు. 27 కోట్లు ఎలావచ్చాయో...ఏఏ మార్గాల్లో వచ్చాయో మేమే గతంలో ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచాము. సంవత్సరాలవారీగా పార్టీకి వస్తున్న ప్రతిపైసావివరాలు లెక్కలుఅన్నీ బయటపెట్టామని బొండా వివరించారు.

### వైసీపీ నుంచి సాక్షి సంస్థకు వెళ్లిన రూ.150 కోట్ల సంగతేమిటి?

తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలు..నేతల ద్వారా వచ్చే విరాళాల సొమ్మే కాదు.. కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చుపెట్టామో కూడా చెప్పాం. కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి, ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.100కోట్ల వరకు ఇన్సూరెన్స్ సొమ్ము కింద అందించాము. అదీ తెలుగుదేశం చిత్తశుద్ధి. రాజకీయ పార్టీ అయిన వైసీపీ తనకు వచ్చిన విరాళాల సొమ్ములో రూ.150 కోట్లు సాక్షి పత్రికకు చెల్లించింది. దానిపై సాక్షిపత్రికలో ఎందుకు కథనాలు రాయరు. తెలుగుదేశం పార్టీ మాదిరే, వైసీపీ కూడా వివిధమార్గాల్లో వచ్చే సొమ్ము వివరాలు ఎప్పటికప్పుడు ఎందుకు ప్రజల ముందు ఉంచదని బొండా ప్రశ్నించారు.

### జగన్‌రెడ్డి అక్రమార్జన.. అతని ఆస్తులు, వైసీపీకి వస్తున్న విరాళాలు ప్రజల ముందు ఉంచే ధైర్యం ఉందా?

సాక్షి పత్రిక తాజాగా రాసిన అసత్యాల కథనంలో మరలా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కు సంబంధించిన 90:10 నిధుల విధానాన్ని తప్పుపడుతూ పిచ్చిరాత లు రాసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలనుకున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సీమెన్స్ సంస్థ రూ.2,900 కోట్ల విలువైన టెక్నాలజీని అందించింది. సాంకేతిక సహాయం అందించింది తప్ప..ఎక్కడా ఎప్పుడూ డబ్బు రూపంలో రూపాయి ఇవ్వలేదు. ఈ విషయం జగన్‌రెడ్డికి.. అతని ప్రభుత్వానికి కూడా తెలుసు. కానీ చేతిలో అవినీతి పత్రిక ఉందని చెప్పిన అబద్ధమే చెప్పడం.. ఇదివరకు చేసిన దుష్ప్రచారాన్నే మరలా మార్చిమార్చి చేయడం చేస్తున్నారు. జగన్‌రెడ్డి మాదిరే అతని అవినీతి మీడియాకు కూడా డబ్బుపిచ్చి పట్టింది. అందుకు పరికరాలు.. సాఫ్ట్‌వేర్ని కూడా డబ్బుగానే చూస్తోంది.

అంతర్జాతీయ సంస్థ సీమెన్స్ దేశంలో అనేక రాష్ట్రాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉండి.. వందలకోట్ల విలువైన సాఫ్ట్ వేర్‌ను అందించింది. గ్రాంట్ ఇన్ కైండ్ కింద సీమెన్స్ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలకు సాఫ్ట్ వేర్ అందిస్తుంది. ఆ సంస్థ కింద పనిచేసే డిజైన్‌టెక్ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలుకు సహకరించింది. ఈ వాస్తవాన్ని తెలుగురాష్ట్రాలు.. ప్రపంచం మొత్తం గ్రహించినా అసత్యాలసాక్షి మాత్రం ఇంకా బురదజల్లుతూనే ఉంది. చంద్రబాబు తప్పు చేశాడని.. తెలుగుదేశం పార్టీకి వచ్చిన విరాళాల సొమ్ము అక్రమమని దుష్ప్రచారం చేసే సాక్షి మీడియాకు.. జగన్‌రెడ్డి ఆస్తులు... అతని పార్టీకి వస్తున్న విరాళాలపై కథనాలు రాసే ధైర్యం ఉందా? చంద్రబాబుకి.. టీడీపీ కార్యాలయానికి నోటీసులు ఇచ్చినట్టే వైసీపీ ఆఫీసుకి.. జగన్‌రెడ్డికి సీఐడీ నోటీసులివ్వగలదా? అంత ధైర్యం సీఐడీ విభాగానికి ఉందా? దేశంలోనే అత్యంత ధనవంతుడైన సీఎంగా జగన్‌రెడ్డి ఎలా నిలిచాడో సీఐడీ నిగ్గు తేల్చగలదా? పోనీ ఏ వ్యాపారాలు చేసి.. ఎన్ని ఎకరాలు పండించి తాను ధనికుడైన సీఎంగా నిలిచాడో జగన్‌రెడ్డి చెప్పగలడా? వైసీపీకి వస్తున్న విరాళాలు.. జగన్‌రెడ్డి దేశంలోనే ధనికుడైన సీఎంగా ఎదిగిన తీరుపై ఎన్నికల కమిషన్ కూడా దృష్టి పెట్టాలి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏమీ లేదు కాబట్టే.. జగన్‌రెడ్డి, అతని అవినీతి మీడియా ఇప్పటికీ విషప్రచారంతో తెలుగుదేశంపై బురదజల్లుతోంది. తెలుగుదేశంపార్టీ బాధ్యతగల రాజకీయపార్టీగా ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు.. ఇన్‌కంటాక్స్‌కు వివరాలు సమర్పిస్తోంది. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని పిచ్చికూతలు కూసే గొట్టం గాళ్లకు.. అవినీతి పత్రికకు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు, మా పార్టీకి లేదు. తప్పుడు కథనాలు.. విషపు రాతల్ని టీడీపీ లెక్క చేయదని బొండా ఉమా స్పష్టం చేశారు.

---

### బీటెక్ రవిని కస్టడీకి ఇవ్వాలన్న

# పోలీసుల పిటిషన్ కొట్టివేత

#### బెయిల్ పిటిషన్ పై తదుపరి విచారణ ఈ నెల 21కి వాయిదా



కడప: టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కడప కోర్టు కొట్టివేసింది. బీటెక్ రవిని కడప జిల్లా పోలీసులు ఈ నెల 14న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. గతంలో లోకేశ్ పర్యటన సందర్భంగా కడప ఎయిర్ పోర్టు వద్ద అధికారులతో దురుసుగా ప్రవర్తించారంటూ బీటెక్ రవిపై వల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈ కేసులోనే బీటెక్ రవిని అరెస్ట్ చేశారు.

కాగా, బీటెక్ రవి కేసులో పోలీసులకు శుక్రవారం కోర్టులో చుక్కెదురైంది. ఆయనను కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. బీటెక్ రవిని 5 రోజులు కస్టడీకి అప్పగించాలని పోలీసులు తమ పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారణ చేపట్టిన కడప కోర్టు పోలీసుల కస్టడీ పిటిషన్ ను తోసిపుచ్చింది. బీటెక్ రవి బెయిల్ పిటిషన్ పైనా న్యాయస్థానం విచారణ జరిపింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

---

### తుపానుగా మారిన

# తీవ్ర వాయుగుండం

#### మిధిలిగా నామకరణం, నేటి ఉదయం బంగ్లాదేశ్‌లో తీరం దాటే అవకాశం

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. ఇది గంటకు 20 కి.మీ. వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతోంది. ఒడిశాలోని పరదీప్‌నకు 190కి.మీ. దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంది. దీనికి మాల్దీవులు సూచించిన 'మిధిలి'గా నామకరణం చేశారు. శనివారం ఉదయం బంగ్లాదేశ్‌లోని ఖెపుపారా వద్ద తుపాను తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో బంగ్లాదేశ్‌లోని తీరప్రాంతాల్లో గంటకు 80కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.

తుపాను ప్రభావంతో ఏపీలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది.

---

# ఫైబర్‌నెట్ నిందితుల ఆస్తుల జప్తుపై విచారణ 20కి వాయిదా

#### కేసు నమోదుకు ముందు కొనుగోలు చేసిన ఆస్తులను ఎలా జప్తు చేస్తారన్న న్యాయమూర్తి

విజయవాడ: ఫైబర్ నెట్ కేసులో నిందితుల ఆస్తుల జప్తు కోసం సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఏసీబీ కోర్టు ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.

నిందితుల ఆస్తులు అటాచ్ (జప్తు) చేసేందుకు అనుమతించాలని సీఐడీ తరపు న్యాయవాది కోరారు. సీఐడీ పిటిషన్ పై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేయకముందు కొనుగోలు చేసిన ఆస్తులను ఎలా అటాచ్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమాలకు పాల్పడినవారి ఆస్తులు ఎప్పటికైనా అటాచ్ చేసే అధికారం ఉందని సీఐడీ తరపు న్యాయవాదులు తెలిపారు. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

### కొల్లు ముందస్తు బెయిల్‌పై విచారణ 20కి వాయిదా

అమరావతి: మద్యం కేసులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కొల్లు పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. వాదనలు కొనసాగించేందుకు విచారణ ఈ నెల 20వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

### వైసీపీ నేతలు కొట్టేసిన లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడానికే..

# జగన్‌రెడ్డి కట్టుకథలు: ఆనంద్‌బాబు

- విజయసాయిరెడ్డి సహా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు చెరబట్టిన పేదల భూములపై వారికి సర్వహక్కులు కల్పించాలన్నదే జగన్ దురాలోచన
- చీమల పుట్టల్లోకి పాములు దూరినట్టు నాలుగేళ్ల జగన్ పాలనలో దళితులు, ఇతర వర్గాల భూముల్లోకి వైసీపీనేతలు చేరారు
- ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ కింద నాలుగున్నరేళ్లలో ఒక్క దళితుడికైనా జగన్ నాలుగు సెంట్లు ఇచ్చాడా?
- భూములకు వాళ్లే చుక్కలు పెడతారు.. సమస్య పరిష్కరిస్తామని భూ యజమానుల నుంచి అందినకాడికి దోచేస్తారు
- వైఎస్ ఆక్రమించుకున్న అసైన్డ్ భూముల్లో ఒక్క ఎకరమైనా దళితులకు తిరిగిచ్చాడా?



అమరావతి: పేదలకు భూపంపిణీ పేరుతో ఏలూరు జిల్లాలో ఆర్భాటంగా నిర్వహించిన సభలో జగన్ రెడ్డి అసత్యాలతో చంద్రబాబుపై తన అక్కసు మొత్తం వెళ్లగక్కాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పిస్తున్నాను అనిపైకి చెబుతున్న జగన్ రెడ్డి.. మరోపక్క సెజ్ లు, థర్మల్ పవర్ ప్లాంట్లు..ఇతర కారణాలు చెప్పి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 14లక్షల ఎకరాల పేదల భూములు లాక్కున్నాడన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు.. బీసీలు.. ఇతర వర్గాల సాగులో ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్ భూముల్ని ఇళ్లపట్టాల కోసమని.. అభివృద్ధి కోసమని కట్టుకథలు చెప్పి వైసీపీ నేతలు అడ్డగోలుగా లాగేసుకున్నారన్నారు. జగన్ రెడ్డి ఇడుపులపాయ ఎస్టేట్ లోనే దళితులకు చెందిన అసైన్డ్ భూములు ఉన్నాయి. రాజశేఖర్ రెడ్డి ఆ భూములు తిరిగి ఇస్తున్నట్టు అసెంబ్లీలో చెప్పి తప్పించుకున్నాడు. ఒక్క ఎకరం కూడా దళితులకు తిరిగివ్వలేదు. దళితుల భూములు ఆక్రమించుకున్న దోపిడీ కుటుంబం రాజశేఖర్ రెడ్డిది. దళితుల భూమి ఒక్క ఎకరమైనా రాజశేఖర్ రెడ్డి వెనక్కు ఇచ్చినట్టు కడప జిల్లా కలెక్టర్ చెప్పగలడా? దళితుల నుంచి తన కుటుంబం కొట్టేసిన భూములకు జగన్ ముఖ్యమంత్రి అయ్యాక చుట్టూ కంచె వేసుకొని వాటిని అనుభవిస్తున్నాడు. అలాంటి కుటుంబం నుంచి వచ్చిన పెద్ద దోపిడీదారు పేదలకు భూ హక్కులు కల్పిస్తానని చెప్పడం ముమ్మాటికీ నమ్మక ద్రోహమే. తన తాత.. తండ్రి ఆక్రమించుకున్న అసైన్డ్ భూములను దళితులకు ఇచ్చాకే జగన్‌రెడ్డి భూహక్కులపై మాట్లాడాలని ఆనంద్ బాబు స్పష్టం చేశారు.

**వైసీపీ నేతలు కొల్లగొట్టిన పేదల భూములపై హక్కులు కల్పించే కుట్రతోనే..**

ఇప్పుడు కొత్తగా జగన్‌రెడ్డి భూములపై సర్వహక్కులు కల్పిస్తానని చెప్పడం కూడా స్వప్రయోజనాల్లో భాగమే. గత నాలుగేళ్లలో వైసీపీ నేతలు.. జగన్ వర్గానికి చెందిన వారు దళితుల్ని భయపెట్టి.. బెదిరించి... బలవంతంగా భూముల్ని వారి పేర్లపై రాయించుకున్నారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి వందల ఎకరాలు కొల్లగొట్టాడు. అలానే జిల్లాల వారీగా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు వారి అనుచరులు కాజేసిన భూములపై..వారికే సర్వహక్కులు కల్పిస్తానని జగన్ రెడ్డి అంటున్నాడు గానీ..నిజమైన భూ హక్కుదారులకు కాదు. ఎల్.టీ.ఎస్ (ల్యాండ్ పర్చేజ్ స్కీమ్) కింద ఎస్సీ కార్పొరేషన్ దళితులకు ఇచ్చిన 22,837 ఎకరాలపై హక్కులు కల్పిస్తున్నట్టు జగన్‌రెడ్డి చెప్పాడు. చంద్రబాబు 2014-19 మధ్య 5,386 ఎకరాలు కొని దళితులకు ఇచ్చారు.అంతకు ముందు కూడా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ ద్వారా ఆయనే దళితులకు వేల ఎకరాల భూములు కొనిచ్చాడు. నాలుగున్నరేళ్లలో అదే స్కీమ్ కింద జగన్ రెడ్డి ఏ ఒక్క దళితుడి కైనా ఒక్క ఎకరం భూమి కొనిచ్చాడా? కొనివ్వడం కాదుకదా.. దళితులు ఏళ్ల నుంచి సాగుచేసుకుంటున్న భూముల్ని ఇళ్లపట్టాల పేరుతో బలవంతంగా గుంజుకున్నాడు. పేదలకు సెంటు పట్టాలని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, మంత్రులు రూ.7వేల కోట్ల వరకు ప్రజల సొమ్మును దిగమింగారు. 1954 నుంచి నాటి ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన భూములకు జగన్ రెడ్డి ఇప్పుడు కొత్తగా హక్కులు కల్పించేది ఏమిటి? దళితుల్ని మభ్యపెట్టి.. వారి ఆర్థిక అవసరాలు.. ఇబ్బందుల్ని ఆసరాగా తీసుకొని వైసీపీ నేతలు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆ భూముల్ని లాగేసుకున్నారు. అలా లాక్కున్నవారి పక్షాన జగన్ భూహక్కులు అంటున్నాడు గానీ.. నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడానికి కాదని ఆనంద్ బాబు వివరించారు.

**భూములకు చుక్కలు పెట్టడం, ఎంచక్కా అందినకాడికి దోచేయడం..**

ప్రభుత్వ దస్త్రాల్లో భూములకు చుక్కలు పెడుతోంది జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వమే. 2 లక్షల ఎకరాల భూములుంటే వాటిలో లక్షా 50 వేల ఎకరాలకు జగన్ రెడ్డి, అతని పార్టీ వారే చుక్కలు పెట్టించి.. భూయజమానుల్ని భయపెట్టి, వారి నుంచి అందిన కాడికి దండుకున్నారు. భూసర్వేకు సరైన యంత్రాంగం లేదు. రాష్ట్రంలో రెండు సార్లు జరిగిన సర్వే అంతా తప్పుల తడక. సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకోవడానికి.. పాసుపుస్తకాలపై తన ఫొటోలు వేసుకోవడానికే జగన్ రెడ్డి ఉత్తుత్తి సర్వేలతో జనాల్ని మోసగించాడు. గతంలో జరిగిన సర్వేలన్నీ తప్పుల తడకలుగా ఉంటే.. వాటిలోని లోపాలను సరిదిద్ది భూయజమానులకు న్యాయం చేయకుండా.. మరలా కొత్తగా మూడో విడత సర్వే చేయించి, రైతుల్ని, భూహక్కుదారుల్ని ఇంకా ముంచేస్తానంటున్నాడు. చీమల పుట్లలో పాములు చేరినట్టు వైసీపీవారే దళితులు.. ఇతర వర్గాల భూముల్ని ఆక్రమించుకున్నారు. అసైన్డ్ ల్యాండ్స్..చుక్కల భూములు.. 22ఏ భూములు..వక్ఫ్ భూములు అన్నీ చెరబట్టారు. ఒక్క సెంటు భూమికైనా గిరిజనులకు జగన్‌రెడ్డి ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టా ఇచ్చాడా అని ఆనంద్‌బాబు ప్రశ్నించారు.

**జగన్‌రెడ్డికి ఓట్లేసినందుకు జనాలకు నాలుగున్నరేళ్లుగా ఏడుపే మిగిలింది**

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే దళితులపై దారుణాలు ఎక్కువయ్యాయి. దళితుల్ని చంపేహక్కుని తన పార్టీ వారికి రాసిచ్చినట్టుగా జగన్ నాలుగేళ్లుగా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాడు. తానే నిజమైన పేదవాడు అన్నట్టు జగన్ పత్తిత్తు కబుర్లు చెబుతున్నాడు. చంద్రబాబుని వెన్నుపోటుదారు అంటున్న జగన్‌రెడ్డిని మించిన గొడ్డలిపోటు దారు మరొకరు ఉండరు. బాబాయ్‌ని చంపి, అధికారంలోకి వచ్చిన ఘనుడి రక్తచరిత్ర ప్రజలకు తెలియదా? తండ్రి చనిపోగానే శవాన్ని పక్కనే పెట్టుకొని ముఖ్య మంత్రి కావడం కోసం ఎమ్మెల్యేల సంతకాలు సేకరించాడు. 2019లో జగన్‌రెడ్డి ఏడుపు చూడలేకే ప్రజలు నమ్మి ఓట్లేశారు.అప్పటినుంచి ఇప్పటివరకు జనాలకు ఏడుపే మిగిలింది.మరలా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా... జగన్‌రెడ్డిని, అతని పార్టీని సాగనంపుదా అని ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు దళితుల్ని అలా అన్నాడు. ఇలా అన్నాడని నోటికొచ్చినట్టు అబద్ధాలు చెప్పడం కాదు జగన్‌రెడ్డీ.. దమ్ముంటే ఎక్కడ ఎవరిని ఏమన్నాడో నిరూపించాలని ఆనంద్ బాబు సవాల్ చేశారు.

### 23న విశాఖలో భారత్, ఆస్ట్రేలియా టీ 20 మ్యాచ్

## టిక్కెట్ల అమ్మకాలు షురూ.. ఎగబడిన యువత

### రాత్రంతా క్యూలైన్లలోనే జాగారం





విశాఖపట్నం: ఈ నెల 23న విశాఖలోని విశాఖలోని మధురవాడ స్టేడియంలో టీమిండియా, ఆస్ట్రేలియా జట్లు టీ 20 మ్యాచ్‌లో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం శుక్రవారం ఆఫ్ లైన్ విధానంలో టికెట్ల అమ్మకం ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి టికెట్ల అమ్మకం షురూ చేశారు. మధురవాడ స్టేడియంతో పాటు మున్సిపల్ స్టేడియం, గాజువాక ఇండోర్ స్టేడియంలోనూ టికెట్ల అమ్మకాలు జరుగుతున్నాయి. రూ.600, రూ.1500, రూ.2000, రూ.3000, రూ.3500 ధరల శ్రేణిలో టికెట్ల విక్రయాలు చేపట్టారు. టిక్కెట్ల కోసం పలువురు గురువారం రాత్రి నుంచే స్టేడియాల వద్దకు చేరుకుని అక్కడే పడుకున్నారు. టిక్కెట్ల కొనుగోలుకు యువకులతో పాటు, మహిళలు, యువతులు భారీగా తరలివచ్చారు.

ప్రస్తుతం జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ముగిశాక టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టీ 20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ లోని తొలి మ్యాచ్‌కు విశాఖ ఆతిథ్యమిస్తోంది. నవంబరు 23 నుంచి డిసెంబరు 3 వరకు సిరీస్ జరగనుంది.



## ప్రయివేట్ ఉద్యోగాల్లో 75 శాతం కోటా రాజ్యాంగ విరుద్ధం: పంజాబ్-హర్యాణా హైకోర్టు

చండీగఢ్: ప్రైవేటు ఉద్యోగాల్లో స్థానికు లకు 75 శాతం కోటా అంశంలో హరియా ణా ప్రభుత్వానికి చుక్కెదురయ్యింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన చట్టాన్ని అక్కడి హైకోర్టు రద్దు చేసింది. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం రాజ్యా ంగ విరుద్ధమని పేర్కొంటూ పంజాబ్-హరియాణా హైకోర్టు తీర్పు వెలువరిం చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,ఆర్టికల్ 18లను ఈ చట్టం ఉల్లంఘించిందని ఈ సందర్భంగా పేర్కొంది. ప్రైవేటు రంగం ఉద్యోగాల్లో స్థానికులకే 75శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వం 2020లో నూతన చట్టాన్ని తీసు కువచ్చింది. నెలకు రూ.80వేల వేతనం కంటే తక్కువ వచ్చే ఉద్యోగాల్లో స్థానికులకు 75శాతం కోటా కల్పించే ఉద్దేశంతో దీన్ని రూపొందించారు. అయితే, దీనిపై ప్రైవేటు రంగం, పారిశ్రామికవేత్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పారిశ్రామిక రంగానికి తీవ్ర నష్టం కలిగించడంతోపాటు పెట్టుబడుల పైనా తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆందో ళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలుప్రైవేటు సంస్థలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఇలా స్థానిక రిజర్వేషన్లపై హరియాణా ప్రభుత్వంచేసిన చట్టంచెల్లదని పంజాబ్ హరియాణా హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కేవలం 90సెకన్లలోనే హైకోర్టు విచారణ పూర్తి చేసిందని వాదిం చింది. దీంతో ఈ ఉత్తర్వులపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ అంశంపై పూర్తి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని హైకోర్టుకు సూచించింది. ఇలా ప్రైవేటులో స్థానిక కోటాకు సంబంధించిన పిటిషన్లను విచారించిన పంజాబ్ హరియాణా హైకోర్టు... ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది

## కంటి ఆపరేషన్ చేసి.. ఇంటికి తీసుకెళ్లకుండా జగన్ సభకు!



ఏలూరుజిల్లా నూజివీడులో జరిగిన సీఎం జగన్ సభలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సభ మధ్యలోనే వెళుతున్న ప్రజలను పోలీసులు అడ్డుకున్నారు. వాహనాల పార్కింగ్ వద్ద గేట్లు అడ్డుపెట్టి మరీ అడ్డుకున్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటకు చెందిన వృద్ధులకు ఓ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఆపరేషన్ నిర్వహించారు. శుక్రవారం వారిని ఇంటికి తీసుకెళ్తామని చెప్పి ఆస్పత్రి బస్సులోనే జగన్ సభకు తీసుకొచ్చారని బాధితులు ఆరోపిస్తున్నారు. నూజివీడు ట్రిపుల్ఐటీ విద్యార్థులు సైతం జగన్ సభకు వచ్చి మధ్యలోనే వెనుదిరిగారు.

# ఏపీ మరో బీహార్‌గా మారకముందే ప్రజలు మేలుకోవాలి

## సీబీఎన్ విజన్-2047 ఫోరమ్ ప్రారంభ కార్యక్రమంలో కొల్లు రవీంద్ర

హైదరాబాద్: ఏపీ మరో బీహార్‌లా మారకముందే రాష్ట్ర ప్రజలు మేలుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సీబీఎన్ విజన్-2047 ఫోరమ్ లాంచ్ కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్‌లోని కొండాపూర్ మినర్వా మైదానంలో జరిగింది. నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎంపీ మాగంటి బాబు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... చంద్రబాబు కోసం ఒక ఫోరం ఏర్పాటు చేసి.. దాని ద్వారా ఆయన ఆలోచనలు తెలియజేయడం గొప్ప విషయమన్నారు. 2019లో తెలుగుదేశం ఓడిపోవడం దురదృష్టకరం. మరో ఐదేళ్లు తెలుగుదేశం అధికారంలో ఉండి ఉంటే. ఆంధ్రప్రదేశ్ భారతదేశానికి తలమానికంగా నిలిచేది. చంద్రబాబు దూరదృష్టితో



ఆలోచించి పట్టిసీమ ద్వారా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను కాపాడారు. ఏపీ ప్రజలు మళ్లీ తప్పు చేస్తే... ఆంధ్రప్రదేశ్ మరో బీహార్‌గా మారే ప్రమాదముంది. ప్రజలు మేలుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా చంద్రబాబు విజన్-2047 ప్రకటించారని కొల్లు రవీంద్ర అన్నారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ... చంద్రబాబుకు తెలుగు మహిళలంతా అండగా ఉన్నారు. హైదరాబాద్‌ను సైబరాబాద్ చేసిన బ్రాండ్... సీబీఎన్. విజన్-2020తో ప్రపంచాన్ని ఏపీ వైపు చూసేలా చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ సాక్షి క్యాలెండర్ విడుదల చేశారు. కేసులు పెట్టడం... కూలగొట్టడమే జగన్ పని” అని విమర్శించారు.

# అరాచక పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

- చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- మినీ మ్యానిఫెస్టో పథకాలపై అంతటా హర్షం వ్యక్తమవుతోంది
- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు చైతన్యరథం: ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న అరాచక వైసీపీ పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం గ్రామంలో ఆమె బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికీ వెళ్తూ మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రభుత్వంలో ఏఏ పథకాలు వస్తున్నాయి.. రాని వారికి ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆరా తీశారు. అలాగే మినీ మ్యానిఫెస్టో ప్రకారం ఏ ఇంట్లో ఎంత మందికి, ఎంత మొత్తం లబ్ధి చేకూరుతుందన్నది లెక్కలతో సహా ఆమె వివరించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే.. మహిళల జీవితాలు కచ్చితంగా మారుతాయన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయని.. ఇలాంటి సమయంలో కుటుంబం నడవాలంటే మహిళలకు ఆర్థిక చేయూతనందిం చాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రతి నెల 15వందల ఆర్థిక సాయంతో పాటు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి 15వేల చొప్పున అమ్మకు వందనం వంటివి ఇస్తామన్నారు. నిరుద్యోగులకు 3వేల భృతితో పాటు ఉద్యోగాల కల్పన చేస్తామన్నారు. రైతులకు 20వేల పెట్టుబడి సాయం ప్రతి యేటా అందుతుందన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన పథకాలన్ని అమలు చేస్తామని.. ఇందుకు కచ్చితంగా గ్యారెంటీ మాది అని సునీత అన్నారు. ఈ ప్రభుత్వంలో లాగా సాకులు చూపి.. పథకాలు ఎగ్గొట్టే పరిస్థితి ఉండదన్నారు. మినీ మ్యానిఫెస్టోలో పథకాలపై అంతా హర్షం వ్యక్తమవుతోందని ఈ సందర్భంగా సునీత వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వంపై మరీ ముఖ్యంగా రాప్తాడులో ఎమ్మెల్యే సోదరుల అరాచకాలపై ప్రతి ఒక్కరూ విసిగిపోయారన్నారు. ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె వ్యాఖ్యానించారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్తాం

- మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్తిబాబు



కాకినాడ రూరల్ చైతన్యరథం: అరాచకపాలన సాగిస్తున్న వైసీపీకి రానున్న ఎన్నికల్లో బుద్ధిచెప్పి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వం బలపరచాలని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్తిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వలసపాకల గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన ఉభయ పార్టీలు రూపొందించిన ఎజెండా, బాబు భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లతోనే సాధ్యమన్నారు. నవరత్నాల పేరుతో సీఎం జగన్మోహన్‌రెడ్డి అమాయక ప్రజలకు నయవంచన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రాగా మార్చారన్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించారని పేర్కొన్నారు. పేద, మధ్య, దళిత వర్గాలను అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అని నాలుగున్నరేళ్ళల్లో రాష్ట్రాన్ని వైసీపీ అస్తవ్యస్తం చేసిందని, రాష్ట్ర భవిష్యత్‌ను ఆలోచించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజు వస్తున్నందున ప్రజలందరూ సుఖ సంతోషాల్లో ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మందుబాబులకు జగన్ సర్కార్ షాక్..

## - మద్యం ధరలు పెంపు -

అమరావతి: వైసీపీ అధికారంలోకి రాగానే మద్యపానం నిషేధిస్తామని పదే పదే చెప్పిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి .. ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఇదే మద్యాన్నే ఆదాయంగా చేసుకుని పరిపాలన సాగిస్తున్నారు. అదిగో.. ఇదిగో అంటూ నాలుగేళ్లుగా నియంత్రణ పేరుతోనే గడిపేసిన సీఎం వైఎస్ జగన్.. ఇప్పుడు ‘జగనన్న మద్యం పెంపు’ అంటూ లిక్కర్‌పై తెగ ధరలు పెంచేస్తున్నారు. కరోనా తర్వాత పలుమార్లు మద్యం ధరలు పెంచిన జగన్ రెడ్డి .. తాజాగా మరోసారి మందు బాబులకు షాక్ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ప్రభుత్వం ఒక్కసారిగా మద్యం ధరలు పెంచేసింది. క్వార్టర్‌పై 10 నుంచి 20 రూపాయలు పెంచింది. అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను సవరించి రూపాయల్లో నుంచి శాతంలోకి మార్చి పన్నురూపంలో ఇలా ధరలను ఇలా మోతెక్కిస్తోంది జగన్ సర్కార్. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని రకాల బ్రాండ్లకు ఫుల్ బాటిల్ ధర 90 రూపాయల వరకూ పెంచారు. మొత్తం 1365 రకాల మద్యం బాటిళ్లకు 10 నుంచి 90 రూపాయలు వరకూ ధరలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది. కొన్ని ప్రీమియం బ్రాండ్ల ధరలు మాత్రం భారీగా పెరిగాయి. ఈ అధనపు ధర శనివారం (నవంబర్-18) నుంచే అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

వచ్చే ఏడాది ఏపీలో ఎన్నికలు జరగబోతున్నాయి. దీంతో మద్యంపై భారీ ఆదాయమే లక్ష్యంగా జగన్ ఇలా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే.. వైసీపీ శ్రేణులు మాత్రం ఇదంతా మద్యం నియంత్రణలో భాగమేనని చెప్పుకుంటూ ఉండటం గమనార్హం. కాగా.. రెండేళ్ల కిందట మద్యం పన్ను రేట్లలో మార్పులు చేసిన సంగతి తెలిసిందే. వ్యాట్, అదనపు ఎక్సైజ్ డ్యూటీ ప్రత్యేక మార్జిన్‌లో హేతుబద్ధతను తీసుకొచ్చింది. దీంతో మద్యం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని మందుబాబులు భావించినప్పటికీ నాటి నుంచి పెంపుడే తప్ప తగ్గించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సాయాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# నేటి బీసీల సదస్సును విజయవంతం చేయండి

నరసరావుపేట చైతన్యరథం: పల్నాడు జిల్లాలో నేడు జరగబోయే బిసి సదస్సుకు బిసి సోదరులు అందరూ వెలాధిక పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణం జమిందార్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరగబోయే బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం కార్యక్రమం గురించి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అరవింద్ బాబు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసిలపై అనేక దాడులు జరిగాయి అన్నారు. బిసి రిజర్వేషన్లు తగ్గించారని, బిసిలనే టార్గెట్‌గా చేసుకుని వేధిస్తున్నారని, రేపు జరగబోయే బిసి సదస్సుకు పల్నాడు జిల్లాలోని బిసి సోదరులు అందరూ వెలాధిక పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అరవింద్ బాబు గారి ఆధ్వర్యంలో జరగబోయే బిసి సదస్సుకి బిసి లలో ఉన్న అన్ని ఉపకులాల వారు, వివిధ పార్టీల వారు, ప్రజా సంఘాలు అందరూ పార్టీలకు అతీతంగా వేలాది సంఖలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి లను రాజకియంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా అణగదొక్కి సామాజిక బస్సు యాత్ర పేరుతో మళ్ళీ బిసి లని మోసం చేయటానికి ప్రజల్లోకి వస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్సులు వేల్పుల సింహాద్రి యాదవ్, తురక వీరస్వామి, రాష్ట్ర ఎచ్ ఆర్ డి సభ్యులు వల్లేపు నాగేశ్వరావు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, గుర్రపుశాల రామకృష్ణ రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, తుపాకుల అప్పారావు దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, సాంబశివరాజు



బట్రాజు సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆనంద్, తిరుమల కొండ నరసింహారావు, నరసరావుపేట టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఓర్సు కోటేశ్వరరావు గారు మాచర్ల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోరటి వెంకట్రావు, సత్తనపల్లి నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు, పల్నాడు జిల్లా సాధికార సమితి కన్వీనర్లు, సాధికార సమితి రాష్ట్ర నాయకులు పల్నాడు జిల్లా బీసీ సెల్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ బీసీ సెల్ కమిటీ సభ్యులు మండల నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ-జనసేన కలిసి ముందుకు



**- ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ చిత్తుగా ఓడుతుంది**

**- మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు**

వేమూరు చైతన్యరథం: టీడీపీ-జనసేన కలిసే ముందుకు సాగుదాం అని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అన్నారు. వేమూరులోని చిన్నబ్బాయి కళ్యాణ మండపంలో శుక్రవారం టీడీపీ-జనసేన మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓటర్ లిస్టు పరిశీలనపై సమావేశంలో చర్చ - క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలే అజెండాగా సమన్వయ సమావేశనికి నియోజకవర్గం ముఖ్య తెలుగుదేశం-జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఆనంద బాబు మాట్లాడుతూ.. నేటి నుంచి భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని తెలుగుదేశం-జనసేన పార్టీల నాయకులు సమన్వయంతో నిర్వహించాలి అని తెలిపారు. బూత్‌ల వారీగా ఓటర్ల జాబితా వెరిఫికేషన్ విధిగా చేయాలని, నియోజకర్గంలోని వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించటం జరిగిందన్నారు. ఇరుపార్టీల సామాజికవర్గాలు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) ఉమ్మడిగా కార్యక్రమాలు చేయాలనీ నిర్ణయించాము. ప్రతి 15 రోజులకు ఇరుపార్టీల నాయకులు ఉమ్మడిగా మీడియా సమావేశాలు, ప్రజా సమస్యలపై ఇరు పార్టీ నాయకుల ఉమ్మడి పోరాటం. దీనికి నాందిగా రోబోవు రోజుల్లో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై నిరసనలు చేయాలని నిర్ణయించారు.

ఏపీ చరిత్రలో ఏనాడూ రాని కరువు వచ్చింది. వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల తీవ్రమైన కరువు వచ్చింది. కానీ జగన్ మాత్రం కరువు లేదు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్తున్నారు. దీనిపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించి, రైతలు పక్షాణ గట్టిగా పోరాడతాం. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి పరిహారం అందేవరకూ రెండు పార్టీలు పోరాడతాయి. రాష్ట్రానికి పట్టిన శని జగన్మోహన్ రెడ్డిని వదిలించడమే టీడీపీ-జనసేన మొదటి టార్గెట్ అని ఆనంద బాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంక్షేమాన్ని ఇవ్వడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దమనకాండ సాగుతోందన్నారు.



ఓటర్ లిస్టులో ఉన ఇబ్బందులు ఉన్నాయని, దీనిపైనా రెండు పార్టీలు కలసి పని చేస్తామన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ చిత్తుగా ఓడుతుంది.. అందుకే టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడతున్నారు. టీడీపీ-జనసేన శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులపై త్వరలో న్యాయ పోరాటం చేద్దామని ఆనంద బాబు అన్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రలో యువత నుండి బాగా స్పందన వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక యువత నిర్వీర్యమైంది. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగాలు లేక, నోటిఫికేషన్లు లేక యవత అల్లాడిపోతోందన్నారు. ప్రజా సమస్యలపై ఇక కలిసే పోరాటం చేస్తాం. ఎటువంటి చిన్న సమస్యా లేకుండా రెండు పార్టీలు ముందుకు వెళ్తాయని ఆనంద బాబు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి: శ్రీరాం తాతయ్య

**- అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదు**

**- ఈ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులతోనే కాలక్షేపం చేస్తోంది**

జగ్గయ్యపేట చైతన్యరథం: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృది.. భవిష్యత్తు బాగుండాలి అంటే బాబు రావాలి.. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో 16వ వార్డు చెరువు బజారులో శుక్రవారం బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ఇంటింటికి వెళ్లి భవి ష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్య మన్నారు. టీడీపీ హాయంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. తెలుగుదేశం అధికారం చేపట్టిన తర్వాత మేనిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి కల్పన, మహిళలకు సిలిండర్లు ఉచితం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, పిల్లల భవిష్యత్తు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కిస్తామన్నారు. నాలుగున్నరెళ్ళ పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన



జగన్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులతోనే కాలక్షేపం చేసిందని విమర్శించారు. వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నేతలంతా పనిచేయాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ప్రజలంతా నిరసిస్తున్నారని చెప్పారు. వైసిపి ఆగడాలకు త్వరలో ఫుల్ స్టాప్ పడుతుందన్నారు. అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, వేముల రామకృష్ణ, పున్న ఉపేంద్ర, ఉత్తపల్లి వెంకటేశ్వర్లు, వేముల వెంకట్రావు, కంభం ఉదయ్, తమ్మిశెట్టి నరసింహారావు, మొగిలి శ్రీనివాసరావు, గంగదారి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలం

**- కరువు మండలాలుగా ప్రకటించకపోవడం అన్యాయం**

**- టీడీపీ నేత ఆర్జే వెంకటేష్ మండిపాటు**



మదనపల్లె చైతన్యరథం: రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 482 మండలాల్లో కరువు విలయ తాండవం చేస్తోందన్నారు. ఆ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే కరువు మండలాలుగా ప్రకటించకపోగా, నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజలు చేసేదిలేక వలస వెళ్తున్నారన్నారు. వర్షాల్లేక పంటలు పండలేదన్నారు. దాంతో ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. రైతులను ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. ముఖ్యంగా కరువు మండలాలుగా ప్రకటించి ఉచిత పశుగ్రాసం, సబ్సిడీ రుణాలను అందజేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పట్టిసీమ, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి అన్నదాతకు అండగా నిలిచారని స్పష్టం చేశారు. 122 ఏళ్ల చరిత్రలో ఏనాడూ ఇంతటి కరువును చూడలేదన్నారు. సీఎం జగన్ బీజేపీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని, తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, ఓడించి ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కరువు మండలాలుగా ప్రకటించి కేంద్రం నిధులతో రైతులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. అయితే జగన్ కరువు మండలాలుగా ప్రకటించి, రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి: టిఎన్ఎస్ఎఫ్




తిరుపతి చైతన్యరథం: విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలంటూ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ ఆధ్వర్యంలో శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థుల్ని ఇబ్బందులకి గురిచేస్తున్నారని అన్నారు. విద్యాసంవత్సరం పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికెట్లు ఇవ్వ కుండా విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని కొత్తగా విద్యార్థి, తల్లి జాయింట్ అక్కౌంటు మెలికతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫీజులు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ముఖ్య మంత్రికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాయడం కూడా జరిగిందని విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖ్య మంత్రికి బహిరంగ లేఖ రాశారు. విద్యాసంవత్సరం మొదలై నెలలు గడు స్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు పెండింగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులలిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపేశాయి. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలి. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉంది.నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, మీరు వచ్చాక నిలిపేశారు. విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ చేయలేదు. ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి. కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60 శాతం ఫీజు ఏ లెక్కలోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమే. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి..జరిగిన మేలు శూన్యం. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని వెంటనే ఫీజు ఫీజురీయింబర్స్ మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నాగేంద్ర బాబు, గణేష్, వంశీ, రఘు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సయాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

**రేపటి నుండి టీడీపీ, జనసేన అధ్వర్యంలో**

## రోడ్లు పరిశీలన, నిరసన కార్యక్రమం

**జ్యోతుల నెహ్రూ**

జగ్గంపేట చైతన్యరథం: టీడీపీ, జనసేన అధ్వర్యంలో రోడ్లు పరిశీలన, నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జ్యోతుల నెహ్రూ విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 19వ తేదీన రామవరం నుండి రాజుపాలెం వెళ్లే రోడ్డు పరిశీలించడం జరుగుతుందని రెండో రోజు గోకవరం మండలం రంపయర్రంపాలెం నుండి గోకవరం అక్కడ నుండి తంటికొండ రోడ్లు పరిశీలించడం జరుగుతుందని మూడవ రోజు ఉప్పలపాడు రోడ్డు, గండేపల్లి నుండి సింగం పాలెం రోడ్డు పరిశీ లించడం జరుగుతుందని నాలుగో రోజు రామవరం నుండి మర్రిపాక, రాజపూడి నుండి మన్యం వారి పాలెం, కృష్ణాపురం వరకు రోడ్లు వరకు అద్వానంగా ఉన్న ప్రాంతాలన్ని స్వయంగా నడిచి పరిశీలిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కన్నబాబు, అడపా భరత్ కుమార్, కొత్త కొండబాబు, కుంచే తాతాజీ, పైడ్ని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

## చంద్రబాబు మెడికల్ రిపోర్టుపై

# జగన్ చప్రాసి సజ్జల విషం!

వినాశ కాలే విపరీత బుద్ధి అంటారు మన పెద్దలు. అంతిమ గడియలు సమీపిస్తున్న కొద్ది విపరీత బుద్దులు పుడుతున్నాయి జగన్ చప్రాసిగా పెట్టుకొన్న సజ్జల రామకృష్ణా రెడ్డికి. అనారోగ్య సమస్యలపై కండీషన్ బెయిల్‌పై బయటకు వచ్చిన చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై మెడికల్ రిపోర్టులు పలురకాల అనుమానాల వున్నాయంటూ సజ్జల విషం కక్కారు. చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులు మోసం అవి, పొలిటికల్ రిపోర్టుల్లా ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన చప్రాసి సజ్జల మాట్లాడటం అనైతికం. చంద్రబాబు కుడి కంటికి శస్త్ర చికిత్స జరిగింది. అనారోగ్య సమస్య నుంచి కోలుకొనేందుకే తాము సూచించిన మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలని,కంటి పరీక్షకోసం అయిదు వారాలు షెడ్యూలు ఇచ్చాం శస్త్ర చికిత్స చేసిన కంటికి అయిదు వారాలు ఇంట్రా ఆక్యులర్ ప్రేజర్ పరీక్షిస్తుండాలి. కంట్లో చుక్కల మందులు వేస్తుండాలని, చంద్రబాబు గుండె సమస్యతో భాధ పడుతున్నారు, గుండెకు రక్తం సరఫరా చేసే రక్త నాళాలలో సమస్యలున్నాయి. తగినంత విశ్రాంతి అవసరం. మధుమేహాన్ని అదుపులో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని వైధ్యులు తమ రిపోర్టులు ఇచ్చారు. అనారోగ్య సమస్యలపై కండీషన్ బెయిల్‌పై బయటకు వచ్చిన చంద్రబాబు ఆరోగ్య సమస్యలపై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులుపై అడ్డగోలుగా మాట్లాడి తన బుద్ది ఎలాంటిదో మరోసారి బయట పెట్టుకున్నారు.నిజంగా ఐదేళ్లతో అన్నం తినే, మనిషి జన్మ ఎత్తి, మానవత్వం వున్నవాడు ఎవడు కూడా చంద్రబాబు ఆరోగ్యం పై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులపై ఈ విధంగా మాట్లాడరు. చంద్రబాబు ఆరోగ్యంపై రిపోర్టులు ఇచ్చిన ఆస్పత్రులు చంద్రబాబు అనుంగులవి కావు, ఒకటి ఎల్వీప్రసాద్ కంటి హాస్పటల్ కాగా, రెండవది ఏఐజీ హాస్పటల్. హైదరాబాద్‌లో ఈ రెండు హాస్పటల్స్ జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులున్నాయి. అంతేకాదు వివేకానంద రెడ్డి హత్య కేసులో అరెస్టయి అనారోగ్యంతో బెయిలుపై బయట వున్న వైఎస్ భాస్కర్ రెడ్డి అదే ఎంపీ అవినాశ్ రెడ్డి తండ్రి ఆరోగ్యానికి సంభందించి నివేదిక ఇచ్చింది కూడా ఏఐజీ హాస్పటల్ వైద్యులే వైద్య పరీక్షలు చేసి రిపోర్టులు ఇచ్చారు. మరి భాస్కర్ రెడ్డికి అదే డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు మాత్రం కరెక్టు. కానీ చంద్రబాబు ఆరోగ్యానికి సంభందించి వైద్య పరీక్షలు చేసి అదే డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులు మాత్రం రాజకీయ నాయకులు ఇచ్చిన రిపోర్టులా చప్రాసి సజ్జలా? చంద్రబాబు ఇప్పుడే కాదు సజ్జలా ఎప్పటి నుంచో ఆయన ఏఐజీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకొంటున్న విషయం సజ్జల తెలుసుకోవాలి. ఆరోగ్యానికి సంభందించి ఏ చికిత్స అవసరమైనా ఆయన ఏఐజీకే వెళతారు. జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా అదే హాస్పటల్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొన్నా రు. ఆ ఆస్పత్రి కార్డియాలజీ విభాగం అధిపతి డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, మరో విభాగం అధిపతి సి.నరసింహం కలిసి చంద్రబాబు ఆరోగ్యంపై పరీక్షలు చేసి రిపోర్టు ఇచ్చారు. ఆయన గుండె పరిమాణం పెరిగిందని, గుండె కొట్టుకోవడంలో అపసవ్యత కనిపిస్తోందని వారు తమ రిపోర్టులో తెలిపారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన భాస్కర్ రెడ్డి కూడా మెడికల్ బెయిల్‌పై విడుదల అయ్యారు. ఆయన కూడా ఏఐజీ ఆస్పత్రిలోనే పరీక్షలు చేయించుకొన్నారు. చంద్రబాబు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు ప్రసాద రెడ్డి, నరసింహమే భాస్కర రెడ్డి వైద్య పరీక్షల రిపోర్టులు ఇచ్చారు. చంద్రబాబు వైద్య పరీక్షల రిపోర్టులపై పిచ్చి వాగుడు వాగిన చప్రాచి సజ్జల, జగన్ బాబాయి భాస్కర్ రెడ్డికి అదే వైద్యులు ఇచ్చిన రిపోర్టులుపై మాత్రం నోరు మెదపడం లేదు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో వైసీపీ ప్రభుత్వ పెద్దలు మొదటి నుంచి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు కంటికి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచిస్తే వారిపై ఒత్తిడి తెచ్చి ఇప్పుడే అంత అవసరం లేదని వారితోనే మరో రిపోర్టు ఇప్పించారు. ఒకే వైద్యుడు ఉదయం ఒకలా,సాయంత్రం మరోలా నివేదిక ఇవ్వడం ఏమిటని కోర్టు కూడా చివాట్లు పెట్టింది. ఇప్పుడు చంద్రబాబు వైద్య పరీక్షల రిపోర్టులపై విషం కక్కుతున్నారు. ఇంత దిగజారుడు తనంగా గతంలో మాట్లాడిన రాజకీయ నాయకులను ఎప్పుడూ చూడలేదు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు వ్యక్తి ఆరోగ్యం ఎలా వుంది, ఏం చికిత్స చేయాలో వైద్యులు రిపోర్టు ఇస్తారు. చప్రాసి సజ్జల మాదిరిగా దిగజారిన రాజకీయాలు చెయ్యరు. అంతేకాదు వైద్యులు ఎవరికి ఏ పరీక్షలు చేయాలో ఏ రకమైన నివేదికలు ఇవ్వాలో తామే చెబుతామని ఒక చట్టం చెయ్యండి సజ్జలా? అధికార మధంతో తన రాజకీయ ప్రయోజనాలకోసం ప్రముఖ డాక్టర్లను అవమానించారు. గతంలో జర్నలిస్టుగా వున్నారు సజ్జల.తన యజమాని జగన్ కళ్ళల్లో ఆనందం చూడటానికి ఇటువంటి దిక్కు మాలిన ఆరోపణలు చేశారు. చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టినట్లుగా డాక్టర్లుపై కేసు కూడా కేసులు పెట్టండి, మీరు ఉస్కో అనగానే సిఐడి బౌ, బౌలు వున్నాయిగా దొంగ కేసులు పెట్టడానికి.

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగా జైలు లోతీవ్ర మైన ఎండ వేడికి డీహైడ్రేషన్, స్కిన్ అలర్జీ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. ఆయన మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు. ఆరోగ్య రీత్యా ఆయన చల్లటి వాతావరణంలో ఏసీ ఉండటం అవసరం. జైల్లో ఆ సదుపాయం లేదు. అయినా చంద్రబాబు ఏసీ సదుపాయం కావాలని కోర్టును కూడా కోరనే లేదు. కానీ ఆయన వయస్సును, రాజకీయ చరిత్రను,హెూదాను గౌరవించి ఏసీ సదుపాయం కల్పించాల్సిన ప్రభుత్వ పెద్దలు ఇష్టానుసారం మాట్లాడుతూ ఏసీ ఇవ్వడానికి ఇదేమన్నా అత్తగారిల్లా? అంటూ ఇదే చప్రాచి సజ్జల వెటకారంగా మాట్లాడాడు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని, వయసును పరిగణనలోకి తీసుకోకుండా స్కిన్ అలర్జీతో ప్రాణాలు పోతాయా అని, చంద్రబాబు ఆరోగ్యంపై డ్రామాలు ఆడుతున్నారని ఇదే చప్రాచి వాగాడు. కోర్టు అనుమతి ఇవ్వడంతో ఆయనకు భోజనం ఇంటి నుండి వస్తుందని అయినా ఎలర్జీ వచ్చిందంటే దానిలో మీరే ఏమైనా కలుపుతున్నారేమో అని, ఆయనకు ప్రాణహాని ఉందని అంటున్నారు. ఆ మాటకు వస్తే ఆయన కుటుంబ సభ్యులపైనే అనుమానం ఉందని ఇదే చప్రాచి సజ్జల విషం కక్కారు.తన యజమాని జగన్‌కి వున్న దొంగ బుద్దులు అందరికి ఉంటాయి అనుకొంటున్నాడు సజ్జల. విశాఖ పట్నంలో జగన్ అభిమాని ఒకడు కోడి కత్తితో గుచ్చాడని రాద్ధాంతం చేసి విశాఖలో ట్రీట్‌మెంట్ తీసుకోకుండా హైదరాబాద్ వెళ్ళిపోయి సిటీ న్యూరో సెంటర్ హాస్పటల్ వైద్యం చేయించుకొన్నారు. విశాఖ విమానాశ్రయంలో చికిత్స చేసిన అపోలో ఆస్పత్రి విడుదల చేసిన ప్రకటనలో జగన్ ఎడమ చేతికి 0-5మిల్లీ మీటరు లోతున భుజానికి గాయమైందని అపోలో డాక్టర్ స్పష్టం చేశారు. కానీ హైదారాబాద్‌లో జగన్‌కి చికిత్స చేసిన సిటీ న్యూరో సెంటర్ వైద్యులేమో జగన్‌కి నాలుగు సెంటీ మీటర్లు లోతున గాయమైందని,ఆపరేషన్ చేసి తొమ్మిది కుట్లు వేశామని ఆస్పత్రి డాక్టర్ శివారెడ్డి చెప్పారు. విశాఖలో అర సెంటీ మీటరు ఉన్న గాయం లోతు హైదరాబాద్ చేరుకొనే సరికి నాలుగు సెంటీ మీటర్ల కు పెరిగింది. సిటీ న్యూరో సెంటర్ వైద్యులతో అలా రిపోర్టులు ఇప్పించుకొన్నారు. పడుకొని బిల్డప్ ఇచ్చి దొంగ సర్టిఫికెట్లు ఇప్పించుకొని రాష్ట్ర మంతా సానుభూతిని వెల్లువలా పారించాలని డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక దొంగ రిపోర్టులు ఇచ్చిన డాక్టర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చిన ఘనులు మీరు సజ్జలా?అంతే కాదు సొంత బాబాయి హత్యకాబడితే శవానికి కుట్లువేసి గుండె పోటుగా నమ్మించాలని చూడటం. వివేకా హత్యని ఉదయం సహజ మరణంగా ప్రచారం చేసి తర్వాత స్వరం మార్చి చంద్రబాబే వివేకాను హత్య చేయించారని ప్రచారం చెయ్యడం, సొంత సాక్షి పేపర్‌లో నారాసుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబుపై తప్పుడు కధనం రాయడం. ప్రతిపక్షంలో ఉండగా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేసి కోర్టును ఆశ్రయించడం, అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణ అవసరం లేదని కేస్ వాపస్ తీసుకొని వివేకానందరెడ్డిపై గొడ్డలి వేటు వేసిన నేరగాళ్ళను కాపాడుతున్న ఘనులు మీరు చంద్రబాబు మెడికల్ రిపోర్టులుపై అనుమానాలున్నాయని మాట్లాడేది? చప్రాచి సజ్జలా?

ఒక పక్కన జగన్ రెడ్డి భ్రష్ట పాలనకు తెరదించడానికి జనం సిద్ధం కావడం,మరో పక్క చంద్రబాబుపై వేల్లు వెత్తు తున్న ప్రజాభిమానం,జనాదరణ చూసిన జగన్ గ్యాంగ్‌కి పిచ్చి మరింత ముదిరి చంద్రబాబు వైధ్య రిపోర్టుల పైనా ఇష్టానుసారం నోరు పారేసుకొంటున్నారు. చంద్రబాబుకు పడుతున్న జననీరాజనం చూసి జగన్ కి, ఆయన చప్రాసి సజ్జలకి గుండెలు ఆగిపోయినా ఆచ్చర్యం లేదు. సజ్జల సలహాలతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి శునకానందం పొందుతున్నారు. చివరికి చంద్రబాబు విడుదలవడంపై అక్కసు వెళ్ల గక్కారు సజ్జల. జైలు నుంచి బయటికి వచ్చిన చంద్రబాబుకు జనం బ్రహ్మరథం పట్టడాన్ని జీర్ణించుకోలేకపోతుంది. చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చి 14 గంటలకు పైగా ప్రయాణం చెయ్యడం ఏమిటని జైలు నుంచి బయటకొచ్చిన చంద్రబాబుకు స్వాగతాలా అంటూ నీచంగా మాట్లాడారు. చంద్రబాబును అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. ఆ తర్వాత మళ్లీ జైలుకు అలాగే తిరిగి వెళ్లాలి అన్నట్లుగా సజ్జల సన్నాసి అక్కసు వెళ్లగక్కారు.చంద్రబాబు ఆరోగ్య సమస్యలపై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులు అడ్డగోలుగా మాట్లాడి తమ బుద్ధి ఎలాంటిదో మరోసారి బయటపెట్టుకున్నారు సజ్జల. ఇప్పటికైనా సజ్జల అన్న తినే నోటితో మాట్లాడటం నేర్చుకొంటే మంచిది.ప్రశ్నించే వారిపై నేరుగా బెదిరింపులకు పాల్పడేలా పోలీసుల్ని ప్రయోగిస్తున్నారని.. అధికార వ్యవస్థను దుర్వినియోగం చేసి, దొంగఓట్ల మద్దతుతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు.

## అరాచక ప్రభుత్వానికి.. పాలించే అర్హత లేదు: కోండ్రు



రాజాం చైతన్యరథం: అరాచక ప్రభుత్వానికి.. పాలించే అర్హత లేదని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ ధ్వజమెత్తారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి నేటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దమన కాండ సాగించి నేడు అధికారం పోతుందని ఆయా వర్గాలకు దగ్గర అయ్యేందుకు వారిని ఉద్దరించి నట్లు ప్రచారం చేసుకోవడానికి రోడ్డున పడ్డారు.అయా వర్గాలకు ద్రోహం చేసిన వైసీపి మంత్రులకు సామాజిక సాధికార బస్సు యాత్ర చేసే అర్హత ఉందా అని పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కోండ్రు వైసీపీ ప్రభుత్వంను ప్రశ్నించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి క్యాబినెట్‌లో ఉన్న మంత్రి వర్గంలో దళిత, బీసీ మంత్రులు ఎవరైనా సరే స్వేచ్ఛగా, సొంతంగా నిర్ణయాలు తీసుకొనే పరిస్థితి ఉందా అని ప్రభు త్వాన్ని నిలదీశారు. సజ్జల రామకృష్ణారెడ్డి. విజయ సాయిరెడ్డి, వై.వీ. సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు గీసే గీతదాటే ప్రసక్తి లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. సామాజిక సాధికారిక యాత్రలో ఆర్భాటం తప్ప ఈ వైసీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు ఈ నాలుగున్నరేళ్లలో చేసిన సాయం గురించి మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పుకోలేక పోతున్నారన్నారు. కనీసం జనం చెప్పేది. కూడా వినకుండా తాము చెప్పదలచు కున్నది మాత్రమే చెప్పి వెళ్ళి పోతున్నారని వ్యాఖ్యానించారు. రాజాం పాలకొండ రోడ్డులో సామాజిక సాధికారిక బస్సుయాత్రలో రోడ్డు మధ్యలో బహిరంగ సభ తో ట్రాఫిక్ ఆంక్షలనడుమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక నాయకులకు ప్రజల సమస్యలు పట్టవా అని కోండ్రు ప్రశ్నించారు. రాజాం ప్రధాన రహదారులను దిగ్బందించి బస్సు యాత్ర చేపడతారా? మీరంటే ప్రజలు యావగించుకుం టున్నారు. ఫ్లెక్సీల మీద మీ ఫోటోలు చూసి మండిపడుతున్నారు. ఫ్లెక్సీల పపై పేడ వేశారంటే పరిస్థితి అర్థం చేసుకోండి. ప్రజలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్ధమవుతుంది. చివర కు యాత్రల కోసం ప్రజా రవాణా వ్యవస్థను స్తంభిం పచేస్తున్నారు. ఇది దారుణ చర్య. రాజాం నియో జకవర్గం ప్రజలు వాస్తవాలను గుర్తించారు. మరీ ఇంతలా దిగజారుడు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రోడ్లు వేయడం చేతకాదు కానీ.ఫ్లెక్సీలతో నింపేసి ప్రజలు రాకపోకలు చేయకుండా అడ్డుపడ తారా? రోడ్డు విస్తరణకు అతీగతీలేదు. అభివృద్ధి పనుల జాడలేదు. గత రెండుసార్లు వైసీపీని గెలిపించి తప్పు చేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నా రన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజాం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. రాష్ట్రంలోనే రాజాం మునిసిపాలిటీని అగ్రస్థానంలో నిలుపుతాం అని కోండ్రు ప్రజలకు హామీ ఇచ్చారు.

### ఎన్ని వందల కేసులు పెట్టినా

## టీడీపీ నాయకులు భయపడే ప్రసక్తి లేదు

**- మాజీ మంత్రి పత్తిపాటి**



చిలకలూరిపేట, చైతన్యరథం: జగన్ వైఫల్యాలు, అక్రమాలు, అవినీతిపై ఎవరెవరైతే గట్టిగా మాట్లాడుతున్నారో, పోరాడుతున్నారో వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై మరోసారి అక్రమ కేసులు పెట్టడం కూడా అందులో భాగమే అని మండిపడ్డారు. గతంలో కూడా ధూళిపాళ్లపై అక్రమకేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేశారని, అప్పట్లో ఏసీబీ అధికారులను ప్రయోగించి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ధూళిపాళ్లను ఏదోవిధంగా బయటకు రాకుండా చేసి సంగం డెయిరీని హస్తగతం చేసుకోవాలనే మరో కుతంత్రం ఇందులో దాగి ఉందన్నారు. సీఎం సొంత ప్రాంతంలో ఇటీవలే ప్రవీణ్ రెడ్డి, బీటెక్ రవిలను ఇలానే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు ధూళిపాళ్ల నరేంద్ర విషయంలోనూ అదే రీతిలో కుట్రపూరితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇవన్నీ జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ బుద్ధిని బయటపెడుతున్నాయి అని అన్నారు. అందుకే ప్రత్యర్థులు లేకుండా చేసుకోవాలని టీడీపీ-జనసేన కూటమిని బలహీన పరచాలని ముఖ్యనేతల్ని ఒక్కొక్కరిగా లక్ష్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ని వందల కేసులు పెట్టినా తెలుగుదేశం పార్టీ నాయకులు భయపడే ప్రసక్తి లేదని, త్వరలోనే ఇంతకు ఇంత మూల్యం చెల్లించుకుంటారని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## ఓటేసేటప్పుడే ఆలోచిస్తే

# మంత్రి రజిని లాంటి వారి బాధలుండవు

**- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**
**సమక్షంలో టీడీపీలో చేరికలు : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం) :** ఓటేసేటపప్పుడే ఎవరికి వేస్తున్నారో, వాళ్లు స్థానికంగా ఉండి ప్రజాసమస్యలు, బాధలు, పట్టించుకుంటారో లేదో ఆలోచించుకోకపోతే మంత్రి రజిని లాంటి వారితో అవస్థలు పడాల్సి వస్తుందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పనిచేసే వ్యక్తిని కాదని, స్థానికంగా ఉండని, స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన లేని వారిని ఎన్నుకుంటే ఏమవుతుందో చిలకలూరిపేట నియోజకవర్గంలో పరిస్థితులే నిదర్శమని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట 29వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో పలు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. వైసీపీ నాయకురాలు షేక్ ఫాతిమా ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన 10 కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. వైసీపీ, స్థానిక మంత్రి విడదల రజిని తీరు నచ్చక.. పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతోనే టీడీపీలో చేరినట్లు వారంతా చెప్పారు. వారందరికీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించిన ప్రత్తిపాటి.. మంత్రి విడదల రజిని తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిత్యం అందుబాటులో ఉండి పనిచేసే తనకు ఓట్లేయకుండా మొహం కూడా తెలియని ఆమెను గెలిపిస్తే ఇప్పుడు ఎవరికీ దొరకడం లేదని.. పైగా అన్నింటిలో విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో అత్యంత ధనవంతులు కావాలనే తమ కోరికగా మంత్రి రజిని, ఆమె కుటుంబసభ్యులే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇసుక, మట్టి, గ్రానైట్, బియ్యం, కేబుల్ ద్వారా మంత్రి రజిని నెలనెలా కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఏదైనా ప్లాన్‌కు అనుమతులు రావాలంటే ఆమె నుంచి ఫోన్ రావాల్సిన దుస్థితి చిలకలూరిపేటకు దాపురించిందని మండిపడ్డారు. చిలకలూరిపేట మొత్తాన్ని విడదల రజిని కుటుంబమే దోచేసిందని... కోటప్పకొండ, చీరాలకు వెళ్లే రహదారుల్లో భూములన్నీ కొట్టేశారని విమర్శించారు. పట్టణంలో ఖాళీగా ఉన్న భూముల్లో బోర్డులు పెట్టడం.. ఉన్నవారిని ఖాళీ చేయిండమే పనిగా పెట్టుకున్నారన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేద్దామని వెళ్లినా తీసుకోవట్లేదని.. ఆమె నుంచి ఫోన్ వస్తేనే పోలీసులు స్పందిస్తున్నారని.. ఇంత దుర్మార్గపు పరిస్థితుల్లో చిలకలూరిపేట ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలు తీరాలంటే పనిచేసే వారికి ఓట్లేసి గెలిపించాలన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఎన్నికలకు ఇంకా 6నెలల సమయం ఉండగానే భారీగా చేరికలే వైసీపీ పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు సంకేతమని ప్రత్తిపాటి అన్నారు.

## ఓట్లు తొలగింపు పై కలెక్టరు కు ఫిర్యాదు



**- టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారంటూ జిల్లా కలెక్టరుకి వినతిపత్రం**
**- మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కొత్తపేట (చైతన్యరథం):** రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జీ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఓటు తొలగింపుకు సంబంధించి నోటీసులు అందుకున్న పలువురు శుక్రవారం అమలాపురం లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలసి వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల కాలంగా గ్రామాల్లో నివస్తున్నా ఎటువంటి విచారణ చేయకుండా ఓట్లు తొలగిస్తున్నట్లు నోటీసులు జారీ చేసిన తీరుపై సత్యానందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ,కేంద్ర ఎన్నికల కమిషనర్లకు ఫిర్యాదు చేసామని. ఇప్పుడు కలెక్టర్ గారికి కూడా పిర్యాదు చేస్తున్నామని, అప్పటికీ న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయిస్తామని సత్యానందరావు అన్నారు.

వైసీపీ నాయకులు ప్రజాక్షేత్రంలో గెలవలేక తప్పుడు మార్గాల్లో పయనిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అల్లాడి స్వామి నాయుడు,తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షు డు చిలువూరి సతీష్ రాజు, జిల్లా టీడీపీ అధికార ముత్యాల బాబ్జీ, పల్లి యేసు, త్సామా బాబు, సరెళ్ళ రాజబాబు, గంటా సుబ్బారా వు,బండారు వీరబాబు, అప్పారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట 7వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**- ప్రారంభించిన టీడీపీ, జనసేన నాయకులు**



**గుడివాడ (చైతన్యరథం):** గుడివాడ పట్టణం 7 వ వార్డు కొత్తపేటలో "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని తెలుగుదేశం జనసేన నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడి వాడ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రకటించిన ఉమ్మడి కార్యాచరణను మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయిలో వార్డు స్థాయిలో కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని రాబోయే కాలంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిని గుడివాడలో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దిండ్యాల రాంబాబు, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి సాయిన రాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ ముళ్ళపూడి రమేష్ చౌదరి, తెలుగుదేశం పార్టీ ఏడవ వార్డు అధ్యక్షుడు తేనెల ఏడుకొండలు, జనసేన ఏడవ అధ్యక్షులు కోసూరు ఆంజనేయులు, సాయిన నాని, మానుపాటి జేమ్స్, గుడివాడ విశ్వేశ్వరరావు, మొమ్ములేటి మంగారాజు, ఓలేటి రమేష్, కునుకు మోహన్, సుంకర వెంకట్ వాసా, నవీన్ పిల్లా, సాయి కృష్ణ కోనా వెంకటరమణ, మాకిన శివ గోవాడ శివ, దాసు ,శ్యాంప్రసాద్, కోలవెన్ను గోపాలకృష్ణ, పొట్లూరి రమాదేవి, దారపురెడ్డి శేషు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఇంటూరి

**- బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించి, కరపత్రాల పంపిణీ**
**- అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ..**



**కందుకూరు(చైతన్యరథం):** బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కందుకూరు పట్టణంలోని 12వ వార్డు షాదీఖానా ప్రాంతంలో కరపత్రాలు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పంచారు. చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ... తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, బీసీలకు రక్షణ చట్టం, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ తదితర పథకాలను స్థానికులకు వివరించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేతగాని పరిపాలనను, వివిధ వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులు, చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను స్థానికులకు నాగేశ్వరరావు వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న నాగేశ్వరరావు, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో వాటన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డ్ అధ్యక్షులు మంగపాటి శ్రీను, స్థానిక నాయకులు రాజశేఖర్, కోటపూరి శ్రీను, సయ్యద్, కరిముల్లా, లింగాబత్తిన మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పాలన నడవాలంటే బాబు రావాలి

**- టీడీపీ బూత్ కన్వీనర్ పెదపూడి శ్రీనివాస్**



**పి గన్నవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో సంక్షేమ పాలన నడవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని టీడీపీ బూత్ కన్వీనర్ పెదపూడి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం కె పెదపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 140 బూత్ కన్వీనర్ పెదపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. "భవిష్యత్ గ్యారెంటీ " లో భాగంగా ఓటర్స్‌ను కలిసి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే కలిగే పథకాల గురించి ముందుగానే బాండ్ రూపంలో ఇవ్వడం అనేది సహసోపేతమైన నిర్ణయం అని తెలిపారు. మన నాయకులు చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన సాగిస్తారని అదే సమయంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ప్రజల్లో ఇప్పటికే గట్టి నమ్మకం ఉంది కాబట్టి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల వరకు ప్రజలతో మామేకమై మోసపూరిత వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి చంద్రబాబు రామరాజ్యం తీసుకురావడానికి గ్రామంలో అందరూ వారి వారి బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోకా శ్రీనివాసరావు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు తిరుగుతూ భవిష్యత్తు గ్యారంటీ పథకాలను వివరించిన భూపేష్



**జమ్మలమడుగు (చైతన్యరథం) :** కొండాపురం మండలం కోనవారి పల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. మొదటగా గ్రామానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి గ్రామ నాయకులు పూలమాలలు వేసి, బాణసంచా పేల్చి భారీ జన సమూహంతో స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలు నాయకులతో కలిసి రామాలయం, పెద్దమ్మ తల్లి కి టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతిగడప తిరుగుతూ రాష్ట్ర ప్రజల కోసం బాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో వివరాలను, పొందుపరిచిన బాండ్ పత్రాన్ని ఇంటిలోని సభ్యుల వివరాలను నింపి వారి కుటుంబానికి అందించారు. చంద్రన్న అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే సాయాన్ని క్లుప్తంగా వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకొని తనను ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. పొరపాటున తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే రాష్ట్రం అన్ని విధాలా దివాలా తీస్తుందని రాష్ట్ర ప్రజలు సమస్యలపై అడిగే, పోరాడే హక్కు కోల్పోతారని గుర్తు చేశారు.రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి మండల అధ్యక్షులు గండ్లూరు నాగేశ్వరెడ్డి, కోనవారి పల్లె గ్రామ నాయకులు వెంకట రెడ్డి, వంశీ కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, దేవదాసు రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రతాపరెడ్డి మరియు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ దోపిడీ పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలి

**- నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి**

**బ్రహ్మసముద్రం (చైతన్యరథం):** రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలను దోచుకోవటమే పనిగా పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమందేపల్లి మండలం బ్రాహ్మసముద్రం గ్రామ పంచాయతీ బ్రహ్మసముద్రం, మేకలపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ అరాచక పాలనలో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. మహిళలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# విధ్వంసమే అజెండాగా వైసీపీ పరిపాలన

- పొన్నూరులో అభివృద్ధిపేరుతో అధికార పార్టీ ఎమ్మెల్యే విధ్వంసం
- తరతరాలుగా ఉన్న భవనాలు కూల్చివేత
- వంద రోజులైన బాధితులకు చెల్లించని నష్టపరిహారం
- విధ్వంసానికి శతదినోత్సవం పేరుతో ధూళిపాళ్ళ ఆధ్వర్యంలో నిరసన



**పొన్నూరు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వానికి, ఆపార్టీ నాయకులకు విధ్వంసం తప్ప అభివృద్ధి చేతకాదని, రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేందుకే జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన బాటలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య పయనిస్తున్నారనేందుకు సజీవ సాక్ష్యం పొన్నూరులోని జిబిసి రోడ్డులో జరిగిన విధ్వంసం అని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరులో ప్రధాన రహదారి అయిన జిబిసి రోడ్డులో ఆక్రమణల తొలగింపు పేరుతో నోరులేని అభాగ్యులకు తర తరాలుగా వస్తున్న నిర్మాణాలను రాత్రికి రాత్రి మైకులో ప్రకటించి కూల్చివేసి నష్టపరిహారం చెల్లించకుండా ఇబ్బందుల పాలు చేసి శుక్రవారం నాటికి వందరోజులు అయిన సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు సంయుక్తంగా నిర్వహించిన 'విధ్వంసానికి శతదినోత్సవం' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొన్నూరులో జిబిసి రోడ్డు అభివృద్ధి ప్రతిపాదన సుదీర్ఘకాలంగా ఉందని, టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు అభివృద్ధి కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లామన్నారు. నాడు భాదితులకు నష్టపరిహారం కింద ఇరవై కోట్లకుపైగా నిధులు రాష్ట్రప్రభుత్వం నుంచి సాధించి పురపాకశాఖ ఎకౌంట్లో జమచేయటం జరిగిందన్నారు. బాధితుల ఆకాంక్ష మేరకు వారికి నష్టపరిహారాన్ని నగదు రూపేణా ఇచ్చేనందుకు నిర్ణయం జరిగి పనులు ప్రారంభించే దశలో రాష్టంలో ప్రభుత్వం మారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత నాలుగున్నర ఏళ్లుగా మొద్దు నిద్రపోయిన కిలారు వెంకట రోశయ్య ఆక్రమణ తొలగింపు పేరుతో అభాగ్యుల జీవితాలలో చీకట్లు నింపారని, మాయమాటలతో మభ్యపెట్టి తాను, తనతో ఉన్న వైసీపీ నాయకులు అక్రమంగా ఆక్రమణలు తొలగించిన మట్టి, రాళ్లను అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఆస్తులు పోగొట్టుకున్న అభాగ్యుల గోడు పట్టించుకొనే దిక్కులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ ఎప్పుడు అభాధితుల పక్షాన పోరాడుతుందని, ఇప్పుడు జనసేన కూడా కలిసివచ్చి ప్రజల పక్షాన సంయుక్తంగా పోరాడుతున్న నేపథ్యాన్ని నేడు చూస్తున్నామని భాదితులకు న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని నొక్కి వక్కాణించారు. ఈ దుర్మార్గమైన కార్యక్రమంలో భాగస్వాములైన వారు ఎంతటి వారైనా వారిని వదిలిపెట్టేదేలేదని, కళ్ళుమూసుకొని చట్టాలని దిక్కరించి భాదితులకు అన్యాయం చేసిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. భాదితుల పక్షాన తాము ముందుండి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారికి భరోసాను ఇచ్చారు.

**కిలారు వెంకట రోశయ్య కాదు కిలాడి వెంకట రోశయ్య : తెనాలి శ్రావణ్ కుమార్**

జగన్మోహన్‌రెడ్డి తన పాలనను ప్రజావేదికను కూల్చడంతో ప్రారంభించారని, ఆయనబాటలో ఆ పార్టీ ఎమ్మెల్యే, మంత్రులు పయనిస్తున్నారని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా పకృతి వనరులు, ప్రభుత్వ నిధులు, దోచిన స్థానిక శాసనసభ్యుడు తనసీటుకూ ఎసరు వచ్చిన తరువాత తాను శాశ్వతంగా గుర్తు ఉండాలంటే ఆక్రమణలు తొలగించాలని రాత్రికి రాత్రి ఈ కార్యక్రమం చేపట్టి భాదితుల నోట మట్టికొట్టారని అన్నారు. ఈయన కిలారు వెంకట రోశయ్య కాదని కిలాడి వెంకట రోశయ్యగా రూపాంతరం చెందినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారని తెలిపారు. జిబిసి రోడ్డు అభివృద్ధిలో భాగంగా ఆక్రమణలు తొలగించే సందర్భంగా ఎంతో ముందు చూపుతో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నా ఎలాంటి ప్రణాళిక లేకుండా పనులు ప్రారంభించి భాదితులకు తీరని అన్యాయం చేశారని జనసేన నాయకులు వడ్రాణం మార్కండేయులు మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్యే రోశయ్య వందరోజులైనా నేటికి బాధితులకు పరిహారం అందించలేదన్నారు.

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక కూల్చివేతలతో పరిపాలన మొదలుపెట్టింది. పొన్నూరు పట్టణంలోని జిబిసి రోడ్‌లో రోడ్డు విస్తరణ పనుల పేరుతో కూల్చివేతలు చేపట్టారు. రాబోయే రోజుల్లో టీడీపీ - జనసేన పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది. భవన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే స్థానిక శాసనసభ్యుడు వికటాట్టహాసం చేస్తున్నాడు. భవిష్యత్తులో ఇలాంటి అన్యాయాలు జరుగకుండా తెలుగుదేశం, జనసేన కలిసి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల మండల అధ్యక్షులు, వివిధ విభాగాల కమిటీ నాయకులు, కార్యకర్తలు, భాదితులు పాల్గొన్నారు.

## బుగ్గనను నమ్మే పరిస్థితిలో డోన్ నియోజకవర్గ ప్రజలు లేరు

**-గెలిచాక ఎట్టి పరిస్థితుల్లో ఒకటిన్నర సెంటు పట్టాలు ప్రజలకు ఇచ్చి తీరుతాం**
**- డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**



**డోన్ (చైతన్యరథం) :** ఒకటిన్నర సెంటు స్థలం పై ఇన్ని పట్టాలు ఎలా ఇస్తారన్నా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసున్న వ్యాఖ్యలపై డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మండిపడ్డారు. ఆయన ప్యాపిలిలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మేము మా కుటుంబంతో కలిసి ఒకటిన్నర సెంటు స్థలం తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం వచ్చి , డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే ఇవ్వాలని నిర్ణయించుకున్న తరువాతనే ప్రకటించడం జరిగిందనీ అన్నారు. గతంలో నాయకుల అండతో కేవలం డోన్ పట్టణంలోనే 5వేల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. డోన్ నియోజకవర్గ ప్రజలు ఆర్థికమంత్రి బుగ్గనను, అయిన చెప్పే మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, చేతనైతే వారి ప్రభుత్వం ఉంది ఇవ్వాలి కానీ, ఇచ్చే వారని ఇవ్వకుండా చేయుటకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. డోన్, ప్యాపిలి లో వేసిన రోడ్డులో డివైడర్ లు పెద్దగా వేసి చిరు వ్యాపారస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని, బేతంచేర్లలో బుగ్గన, వారి బంధువుల ఆస్తులు ఉన్నాయని రోడ్డు వెడల్పు తగ్గించి డివైడర్ ను చిన్నగా వేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మా తాత శేషారెడ్డి హైస్కూల్ ను దానంగా ఇచ్చాడని చెప్పి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బేతంచెర్లలోని శేషారెడ్డి హైస్కూల్ ఎడెడ్ నుండి వెనక్కి తీసుకున్నా నిజం కాదా... దీనికి ఇంత వరకు సమాధానం లేదని డోన్ నియోజకవర్గ ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్యాపిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య , నంద్యాల జిల్లా టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్ , పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెద్దాపూజర్ల ప్రసాద్ రెడ్డి,పోతిరెడ్డి రజని, నంద్యాల జిల్లా మైనారిటీ కమిటి ప్రధాన కార్యదర్శి ఖాజా పీరా , బీసీ సెల్ కమిటీ నాయకులు నాగేంద్ర, గండికోట రామాంజినేయులు, మల్లికార్జున కొంగనపల్లి మధు, బాలిరెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## దళితలను మోసం చేసిన పార్టీ వైసీపీ

**- బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**



**బాపట్ల (చైతన్యరథం):** నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే – నా బాట, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నేడు పిట్టలవాని పాలెం మండలం, మండేవారి పాలెం గ్రామంలో నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి ఇచ్చి తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వేగేశన నరేంద్ర వర్మ వివరించారు. ముందుగా డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దళితులకు ఎంతో ఉపయోగపడే 28 పథకాలను జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రద్దు చేశారు.

టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో దళితులు ఇళ్ళు నిర్మించుకుంటామంటే రూ.2లక్షలు ఇచ్చారన్నారు. టీడీపీ హయాంలో దళితులకు కరెంటు ఫ్రీ ఉండేది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నిసార్లు కరెంటు చార్జీలు పెంచారో ప్రజలందరికి తెలుసు..తెలుగుదేశం పార్టీ విధివిధానాలు నచ్చి మండేవారిపాలెంకు చెందిన వైసీపీ పార్టీ నాయకులు సుమారు 30 మంది వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలతో మళ్లీ అధికారంలోకి రావాలని వైసీపీ ప్రయత్నం

**- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు**

**రాజోలు (చైతన్యరథం):** అసత్య ప్రచారాలతో మరల అధికారంలోకి రావాలని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి గొల్లపల్లి అన్నారు. క్లస్టర్ 7, కూనవరం, ములికిపల్లి యూనిట్ 28నందు కూనవరం లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గొల్లపల్లి పాల్గొన్నారు. కూనవరం లో ఇంటింటికి తిరుగుతూ గ్యారంటీ పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అసత్య ప్రచారాలు మొదలు పెట్టిందని, జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం లో ఇంటి ఇంటికి అబద్దపు ప్రచారాలు మొదలు పెట్టిందని అన్నారు. వెయ్యని రోడ్లు వేసినట్టు, కట్టని భవనాలు కట్టినట్టు, ప్రజలకు అందని సంక్షేమ పథకాలు అందినట్టు ప్రజలకు తెలియజేస్తూ మరల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి అర కొర సంక్షేమం తో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని రాష్ట్ర భవిష్యత్ అంధకారం అయిపోయిందని అన్నారు. ఈ తుగ్లక్ పాలన లో పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసే పరిస్థితి లేదని, ప్రభుత్వ ఆస్తులను సైతం తాకట్టు పెట్టేస్తుందని రాష్ట్రంలో యువత భవిష్యత్తు నాశనం అయిపోయిందన్నారు. ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని శాశ్వతం గా తరిమి వెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, చెల్లింగి




జానకిరామయ్య, చెల్లింగి వాసు, ఎంపీటీసీ కుడిపూడి మల్లేశ్వరి గణేశ్వరావు, సోమిశెట్టి ప్రకాష్, యల్లమిల్లి లక్ష్మణరావు, కలిగితి వెంకటేశ్వరావు, కటికరెడ్డి నాగేశ్వరావు, పితాని సూరిబాబు, కామిశెట్టి రత్తాలు, మాలే ఆదినారాయణ, చెల్లింగి రామకృష్ణ, గెద్దాడ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ కేశినేని నాని కృషితో

# నందిగామ, మైలవరం రహదారులకు మోక్షం

**- రహదారుల లభివృద్ధికి కేంద్రం నిధుల విడుదల**

**- హర్షం వ్యక్తం చేస్తూ కేశినేని నానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**



**అమరావతి (చైతన్యరథం):** విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని కృషితో నందిగామ, మైలవరం నియోజకవర్గాల్లో రహదారులకు మోక్షం లభించింది. ఆయా నియోకజవర్గాల్లోని రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ. 2.91 కోట్ల నిధుల మంజూరు చేసింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ఈ ఏడాది మే 23న ప్రతిపాదించిన రహదారుల అభివృద్ధికి రూ.2 కోట్ల 91 లక్షల 77 వేల నిధులకు కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీభావృద్ధి మంత్రిత్వ శాఖ పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని నందిగామ నియోజకవర్గం, వీరులపాడు మండలంలోని జుజ్జూరు నుండి వెల్లంకి వరకు ఉన్న 4.24 కి.మీ రోడ్ అభివృద్ధికి ఒక కోటి 3లక్షల 20 వేలు మంజూరు చేయగా... మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం నుండి కూనపరాజుపర్వ రహదారిలో ఉన్న 2 బ్రిడ్జ్ ల నిర్మాణం కోసం ఒక కోటి 88లక్షల 57 వేలు మంజూరు చేసింది. నందిగామ నియోజకవర్గంలో రోడ్ల దుస్థితికి జుజ్జూరు రోడ్డు అద్దం పడుతుంది. గుంతలమయమైన ఈ రోడ్డులో ప్రయాణం అంటేనే ప్రజలు నరకప్రాయంగా భావిస్తారు. అటువంటి జుజ్జూరు రోడ్డుకు ఎంపీ కేశినేని నాని చొరవతో మోక్షం కలగిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మైలవరం నియోజక వర్గం రెడ్డిగూడెం, కునప రాజుపర్వల రహదారి నిర్మాణం కోసం ఎంపీ కేశినేని గతంలో రెండు కోట్ల 70 లక్షల రూపాయల కేంద్ర నిధులు మంజూరు చేయించారు. తాజాగా మళ్లీ ఈ రహదారిలో రెండు బ్రిడ్జ్ ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడం తో రెండు గ్రామాల మధ్య 16 కిలోమీటర్ల దూరం తగ్గి ప్రజలకు ప్రయాణం సులభతర మవుతుంది. అంతే కాకుండా 500 ఎకరాల సాగు చేస్తున్న రైతులకి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# టీటీడీలో అడిషనల్ ఈవో పోస్ట్ ఉందా?




**- ధర్మారెడ్డికి టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ సూటి ప్రశ్నలు?**

**చిత్తూరు (చైతన్యరథం):** ''ఒక సంవత్సరంపైగా టీటీడీలో ఇన్‌ఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఒకే వ్యక్తి కొనసాగటం సమంజసమేనా? రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులు లేరా? తిరుమల కొండపైన ఎమ్మెల్యేల పిఆర్‌ఓల రూపంలో దళారీలు దందా కొనసాగుతుంది. మీ హయాంలో సిఫార్సు లేఖలపైన మంజూరు చేసిన విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయగలరా?" అని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ సూటీగా ప్రశ్నించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఇన్ ఛార్జ్ ఈవో ధర్మారెడ్డి విసిరిన బహిరంగ సవాల్‌కు చిత్తూరు టిడిపి నాయకులు స్పందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం యాక్ట్ లోని సెక్షన్ 107లో తిరుమల తిరుపతి దేవస్థానంలో తాను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా కొనసాగడానికి అన్ని అర్హతలు ఉన్నాయని, టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలపడం, అదేవిధంగా హైకోర్టు తన నియామకాన్ని సమర్ధించిందని తెలపడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించారు.తిరుమల తిరుపతి దేవస్థానం యాక్ట్ లో సెక్షన్ 107లో కార్యనిర్వాహణాధికారి, మరియు సంయుక్త కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆర్థిక సలహాదారులు, మరియు ముఖ్య గణాంక అధికారులు అనేటువంటి పోస్టులు ఉన్నాయి, గాని అదనపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనేటువంటి పోస్ట్ లేదు,అనే విషయం ధర్మారెడ్డి తెలుసుకోవాలని సప్తగిరి ప్రసాద్ సూచించారు. కేవలం ధర్మారెడ్డి కోసమే అదనపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనే పదవిని సృష్టించి, జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్ట్ని అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అప్ గ్రేడ్ చేసి అందులో ఆయనను నియమించడం జరిగిందన్నారు.

ధర్మారెడ్డి రెండు పదవులు, అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాను, మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాను రెండు పదవుల్లో ఒక సంవత్సరం పైగా కొనసాగటం ఎలా సాధ్యపడిందని సూటిగా ప్రశ్నించారు? రాష్ట్రంలో ఐఏఎస్ ఆఫీసర్ లు లేరా? లేకుంటే ధర్మారెడ్డి తప్పించి ఈ పదవిని ఎవరు చేయలేరనేటువంటి పరిస్థితి ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు? వ్యక్తుల కోసం వ్యవస్థ ఉందా?.... లేకుంటే వ్యవస్థ కోసం వ్యక్తులు ఉన్నారా? ...అని సూటిగా నిలదీశారు. తను వచ్చిన తర్వాత అదనంగా డిపాజిట్లు పెరిగిందని, స్వామివారికి బంగారం డిపాజిట్లు కూడా పెరిగిందని, ఇది తన గొప్పతనం అని ధర్మారెడ్డి చెప్పుకోవడం, హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఎందుకంటే తిరుమల కొండపైన ఎవరు అధికారిగా ఉన్న స్వామివారిని చూసి నగదు గాని, డిపాజిట్లు గాని పెరుగుతాయి, కాని వ్యక్తులను చూసి కాదన్న విషయాన్ని ధర్మారెడ్డి గుర్తుంచుకోవాలి.!! తన హయాములో దళారీల ఆగడాలు తగ్గిందని చెప్పుకొచ్చారు! కానీ రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రుల పిఆర్‌ఓలు తిరుమల కొండపైన కాటేజీల వద్ద తిష్ట వేసి, దళారీల రూపంలో తిరుమల దర్శనం టికెట్లని విచ్చలవిడిగా విక్రయించు కుంటున్నారు. దీనిపైన ఎక్కడైనా చర్చకు సిద్దామా? చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. తిరుమల కొండపైన రోజు రోజుకి భక్తులకు కనీస సౌకర్యాలు లోపించాయని, కేవలం విఐపిల సేవలోనే అధికారులు తరిస్తున్నారని అన్నారు. ఒకే వ్యక్తి అత్యంత కీలకమైనటువంటి పోస్టులు అడిషనల్ ఈవో , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఇంతకాలం ఉన్నారు అంటే, రాష్ట్ర ప్రభుత్వం ఆయన పట్ల చూపిస్తున్న ప్రెత్యక ప్రేమ కాదా ? అని నిలదీశారు.

## చెట్లు నరికే వారిలో మార్పులు రావాలి.. అందుకే మా ప్రయత్నం



**- తాడిమర్రి మండలంలోనే కాదు ఎక్కడా ఈ సంస్కృతి వద్దు**

**- ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచన**

**- ఉద్యమంలా సాగుతున్న మొక్కల పంపకం కార్యక్రమ ం**

**ధర్మవరం (చైతన్యరథం):** వ్యక్తిగత, వర్గ కక్షల కోసం పచ్చని చెట్లు నరికే విష సంస్కృతిలో మార్పు రావాలన్నదే మా ప్రయత్నం అని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలంలో చేపట్టిన మొక్కలు పంపకం ఉద్యమంలా సాగుతోంది. మండలంలోని దాడితోట గ్రామంలో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు పంపిణీ చేశారు. శ్రీరామ్ స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. అలాగే మండలంలో ఇటీవల జరిగిన సంఘటనలు గుర్తు చేస్తూ.. రైతులను, వారి కుటుంబాలను కుంగదీసే ఇలాంటి సంస్కృతికి ముగింపు పలుకుదామని ఆయన పిలుపునిచ్చారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా ఇస్తున్న మొక్కలు రేపు పెరిగి పెద్దవై మీకు ఆదాయాన్ని ఇస్తాయని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ మొక్కలు పెంచి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా రైతుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలంలోనే కాకుండా ఎక్కడా ఇలాంటి సంస్కృతి ఉండకూడదన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. తాము చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. అలాగే చెట్ల యొక్క ప్రధాన్యతను తమ పిల్లలకు కూడా తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన గ్రామస్థులకు సూచించారు. అందుకే గ్రామంలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయల వద్ద కూడా మొక్కలు పంపిణీ చేయడం నాటడం వంటి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు...

## రామచంద్రపురంలో "తెలుగుదేశం - జనసేన" ఆత్మీయ సమావేశం



**రామచంద్రపురం (చైతన్యరథం):** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా , రామచంద్రపురం నియోజకవర్గం "తెలుగుదేశం - జనసేన" ఇన్ ఛార్జ్ ల ఆధ్వర్యంలో 17న శుక్రవారం మధ్యాహ్నం ద్రాక్షారామ - వెంకటాయపాలెం రోడ్ నందు గల "శ్రీ సాయి మాధవానంద ఫంక్షన్ హాల్ " నందు "తెలుగుదేశం - జనసేన" పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఇరు పార్టీల ఉమ్మడి ఎజెండాను, ఉమ్మడి పార్టీ కార్యక్రమాలపై, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం తదితర అంశాలపై చర్చించి, ఇరు పార్టీలు సమన్వయంతో ముందుకు కలిసి వెళ్ళాలని రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొనటం జరిగింది.

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన యువత



**నెల్లూరు (చైతన్యరథం):** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, చింతారెడ్డిపాళెం కు చెందిన యువత నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యువకులు సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి, చంద్ర బాబు నాయుడుకి, నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో అండగా ఉంటానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి యువతకు తెలియజేశారు.

పార్టీలో కొత్తగా చేరినవాళ్ళు అందరూ కలిసికట్టుగా పనిచేసి, రూరల్ నియోజకవర్గంలో తెలుదేశంపార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నారా చంద్రబాబు నాయుదుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.రాబోయే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శాసనసభ్యులుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా చేయడమే లక్ష్యంగా అందరం కలసికట్టుగా పనిచేస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పరదాల చాటున పర్యటన కాదు "జగన్" రోడ్లవైపు చూడాలి

**- అధ్వాన్నంగా రోడ్లు - పరిశీలనలో టీడీపీ, జనసేన నాయకులు**



**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** నగరంలోని రోడ్లన్నీ చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, ఇలా అయితే ప్రజలు ఎలా వారి ప్రమాణాలు సాగిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ ఇంచార్జ్ అత్తిలి సత్యనారాయణ అన్నారు. ఇరు పార్టీల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా శుక్రవారం ఇరు పార్టీల నాయకులు కలిసి నందం గన్ని రాజు జంక్షన్ సమీపంలో శిథిలమైన రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్ల విషయంలో రాష్ట్ర అంత ఇదే పరిస్థితి నెలకొందన్నారు. పరదాల చాటున దాక్కుని పర్యటనలు చేసే ముఖ్యమంత్రి జగన్ కు రాష్ట్రంలో శిథిలమై అవే రోడ్లపై వెళుతున్న ప్రజల ఇబ్బందులు జగన్ కు తెలియడం లేదన్నారు. వర్షాలు వచ్చే సమయంలో అవే గుంటల్లో రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో అవి రోడ్ల లేక చెరువుల అనే అనుమానం కలుగుతోందన్నారు. అవే గుంతల్లో పది వేలాది మంది మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్రంలోని రహదారులన్నీ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

### ఎస్సై పోస్ట్ నియామకాల్లో కూడా

# కక్కుర్తి పడ్డ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం

**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆగ్రహం**



**తిరుపతి (చైతన్యరథం):** ఎస్సై పోస్ట్ నియామకాలు కూడా సమర్థవంతంగా నిర్వహించలేని ఈ దద్దమ్మ ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ..నాసిరకం సెన్సార్లు వాడి అర్హులను అనర్హులుగా ప్రకటించారని, అర్హత లేని సెన్సార్ కంపెనీకి టెండర్ కట్టబెట్టారు దీంట్లో పెద్ద అవినీతి జరిగిందన్న అనుమానం అభ్యర్థులలో నెలకొని ఉందన్నారు.

2016, 2018 పోలీస్ నోటిఫికేషన్ లో హైట్ సరిపోయిన అభ్యర్థులు ..ఈ ప్రభుత్వంలో హైట్ సరిపోలేదని చెప్పడం ఎంతవరకు సమంజసం. హైకోర్టు ఎస్సై పోస్టుల పక్రియలో స్టే విధించింది.. సక్రమంగా ఉద్యోగాల నోటిఫికేషన్ భర్తీ చేయలేని ఈ జగన్మోహన్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ రెడ్డి ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. కొన్ని లక్షలమంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో ఒక్క ఉద్యోగం అన్నా భర్తీ చేసావా జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఒక అసమర్థ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతావని దుయ్యబట్టారు. తల్లిదండ్రులు కూలి నాలి చేసుకొని ఒక పూట తిని తినక తమ బిడ్డ ప్రభుత్వ ఉద్యోగి అవతాడని అప్పుచేసి మరి చదివిస్తే వారి జీవితాలతో చెలగాటం ఆడుతావా జగన్ రెడ్డి అని అన్నారు.ఐదు సంవత్సరాలుగా గ్రౌండ్ చుట్టూ తిరిగి పోలీస్ ఉద్యోగం ఎలా అయినా సంపాదించాలి ప్రజలకు సేవ చేయాలని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న అభ్యర్థుల గొంతు కోశావు జగన్ రెడ్డి అంటూ రవి నాడు ఘాటుగా విమర్శించారు .

ఏపీ లో ఎస్సై నియామకాలకు సంబంధించి ఫిజకల్ టెస్టులు నిర్వహించే క్రమంలో సెన్సార్లు లోప భూయిష్టంగా ఉండడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 5700 వేల మంది గతంలో ఎత్తు ఉన్నా... ఈ ప్రభుత్వం చేసే భర్తీలో 1,2 సె.మీ.తో ఎత్తు కోల్పోయారు. ఈ క్రమంలో 94 మంది నిరుద్యోగులు గత నోటిఫికేషన్‌లో మేము ఎత్తు సరిపోయాం.. ఇప్పుడు ఎందుకు ఎత్తు సరిపోలేదని మళ్లీ మమ్మల్ని కొలిచి పరీక్షలు పెట్టాలని రిట్ దాఖలు చేయగా గౌరవ హై కోర్టు మళ్లీ ఫిజకల్ టెస్టులు కి పిలిచింది. వారు అర్హులా కాదా నిర్ధారించమని ఆదేశాలు ఇచ్చిన బోర్డు మెయన్ పరీక్షని నిర్వహించి 2 రోజుల తర్వాత ఫిజకల్ టెస్టులు పెట్టి అందరిని ఉద్దేశపూర్వకంగా ఎత్తు లేరని అనర్హులని చేసింది. ఈ 94 మంది లో 24 మంది మళ్ళి హైకోర్టు కి వెళ్లి న్యాయం చేయమని కోరడంతో కోర్టు.. ఎస్సై నోటిఫికేషన్ ఫలితాలు ఆపమని ఆదేశించింది.

ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు కృష్ణ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధులు పెరుమాళ్ మధుబాబు, తోటవాసు ,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, దిలీప్ రాయల్, సంతోష్ ,రఫీ ,గోపి ,లోకేష్ రాయల్, శ్రీరాంబాభి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## సైకో జగన్ ను గద్దె దింపాలి : చినరాజప్ప



**పెద్దాపురం (చైతన్యరథం):** తెదేపా - జనసేన సంయుక్తంగా పెద్దాపురం నియెజకవర్గంలో రోడ్ల అధ్వాన్న పరిస్థితిపై పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జనసేన నియెజకవర్గ ఇంచార్జ్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో అందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ.. టీడీపీ-జనసేన కలిసి వచ్చే ఎన్నికల్లో సైకో జగన్ ను గద్దె దింపుదామని పిలుపునిచ్చారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు టీడీపీతో జనసేన పొత్తుకు ముందుకు రావడం అభినందనీయమని చినరాజప్ప అన్నారు. పవన కల్యాణ్ వైసీపీపై మొదటి నుంచి పోరాటం చేస్తున్నారని అన్నారు. రెండు పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో తో పాటు రానున్న రోజుల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి మరో మేనిఫెస్టో విడుదల చేస్తారని తెలిపారు.

రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలికేందుకు టీడీపీ-జనసేన సమష్టిగా పనిచేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయానికి రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని సూచించారు. వైసీపీకి ఒక్క అవకాశం ఇవ్వడంతో రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కు పోయిందని అన్నారు. జనసేన ఇనచార్జ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ.... పవన కళ్యాణ్ ఆదేశాల మేరకు టీడీపీతో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లిసాల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలో చేరిక



**- వార్డ్ మెంబర్ ఇంజరపు దుర్గారావు మేరీ దంపతులు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు చేరిక**

**- టీడీపీ కండువాలతో కప్పి స్వాగతించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్**

**జగ్గంపేట (చైతన్యరథం) :** జగ్గంపేట మండలం మల్లి సాల గ్రామానికి గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నేత ఇంజరపు దుర్గారావు మేరీ దంపతుల ఆధ్వర్యంలో గుడాల లక్ష్మణరావు, కమ్మరి శివ, కమ్మరి వెంకటేశ్వర్లు, మాత సత్తిబాబు, కందికట్ల చినరాజు పార్వతి, రేఖ రవి, చెక్క బేబీ, సుందరపల్లి నాగు , బుంగ ఏసుబాబు, తదితర వంద కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ముందుగా జ్యోతుల నెహ్రూకి చీరలు వేసి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. మల్లీశాల జనసైనికులు అందరూ జ్యోతుల నెహ్రూ మద్దతు తెలియజేస్తూ ఈ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ దళితుల ఓట్లు తో గద్దెనెక్కి ఈరోజు దళితులను అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నాడని, దళితులపై దాడులు, దళితులపై అత్యాచారాలు, దళితులపై తప్పుడు కేసులు పెట్టి దళిత సోదరులు హత్యలకు కూడా కారణం ఆయనే అని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలుగా ఒక్క పరిశ్రమ గాని, ఒక ప్రాజెక్టు కానీ, ఒక రోడ్డు కానీ, వెయ్యకుండా అందర్నీ ఇబ్బందులు గురిచేస్తూ అన్ని వర్గాలను అన్యాయం చేసిందని, ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగ వ్యవస్థను పెంచి పోషిస్తుందన్నారు. దళితుల సబ్ ప్లాన్ నిధులు ఏమైపోయాయని 27 పథకాలు దళితులకు దూరం చేసి దళితులకు తీరని అన్యాయం చేసిన ఈ జగన్ రెడ్డిని అందరం కలిసి ఇంటికి పంపిందామని రేపు రాబోయే తెలుగుదేశం జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సుస్థిర పరిపాలన అందిద్దామని అన్నారు. గెలిచిన ఆరు నెలల కాలంలో అంబేద్కర్ కాలనీలో పెద్ద కళ్యాణ మండపం నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, కన్న బాబు,, అడప భరత్ బాబు, కొత్త కొండబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం లక్ష్మణరావు, ఎంపీటీసీ కానవరెడ్డి రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, పైడిపాల సత్తిబాబు, నకిరెడ్డి సూర్యవతి, పాలచర్ల సత్యనారాయణ, కొండేపూడి భవాని, ఆకుమర్తి గణేష్, వెలిశెట్టి శ్రీనివాసరావు, సియాదుల పెద్దకాపు, చావా వెంకన్న బాబు, పొగరు యేసు, కుంచె తాతాజీ, పాఠం శెట్టి రవి, ఉప్పలపాటి బుల్లబ్బలు, జనసేన యూత్ మిర్యాల కొండబాబు, మహిపాల వీరకుమార్, జొన్నాడ వీరబాబు, తొట్టిపూడి రమేష్, గుర్రపు శ్రీను, సుంకర శ్రీను, పల్లికొండ నాగు, మానేపల్లి గంగ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్‌బి రోడ్డు ఉందన్న విషయం మరిచిన నంబూరు

**- తట్ట మట్టి కూడా వేయడం చేతగాని ప్రభుత్వం**

**- నిత్యం ప్రమాదాలు, క్షతగాత్రుల ఆర్తనాదాలు**

**- మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శ**



**పెదకూరపాడు (చైతన్యరథం):** నియోజవకర్గంలోని బెల్లంకొండ నుంచి అమరావతి వరకు విస్మరించి ఉన్న గుంతల్లో ఆర్ ఆర్ బి రోడ్డు ఉందన్న విషయం వైకాపా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు విస్మరించారని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. బెల్లంకొండలో ఆయన ప్రధాన రహదారిలో అధ్వాన స్థితిలో గుంతలు పడి ఉన్న ప్రధాన రహదారులను పరిశీలించారు . తెదేపా ప్రభుత్వ హయంలో 2.6 కోట్లతో బెల్లంకొండ నుంచి న్యూ చిట్యాల వరకు ఆర్ ఆర్ బి రహదారిని వేశామని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి ఈ రహదారులు కనీస మరమ్మతులకు కూడా నోచుకోలేదని అన్నారు. ఈ మార్గంలో ప్రయాణమంటే ప్రజలు హడలెత్తిపోతున్నారని, నిత్యం ప్రమాదాలతో క్షతగాత్రుల ఆర్తనాదాలు వింటూ ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. నాలుగేళ్ల పాలనలో రోడ్లపై తట్ట మట్టి వేయడం చేతకాని ప్రభుత్వం ఎందుకని మండిపడ్డారు. రోడ్లపై గుంతలు ఉండటం సహజమని కాని వైకాపా పాలనలో గుంతల్లో రోడ్లు ఉన్నయని ఎద్దేవ చేశారు. నాలుగున్నర ఏళ్ల పాటు మిన్నకుండి ఇప్పుడు ఆరు నెలల్లో వరికపూడిశెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం. కేవలం ఓట్లు దండుకునేందుకు జగన్ ఎత్తుగడ అని ప్రజలు తెలుసని పేర్కొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి తథ్యం..!



**- సీఎం జగన్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి నాటకాలన్నీ ప్రజలకు తెలిసిపోయాయి**

**- లబ్ధికోసం సొంత బాబాయినే హత్య చేయించిన జగన్**

**-నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట (చైతన్యరథం):** సీఎం జగన్ రెడ్డి,ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాటకాలన్నీ ప్రజలకు తెలిసిపోయాయని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు."బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలో స్థానిక 23 వార్డ్ నందు కార్యక్రమం" నిర్వహించారు.ఈ సంధర్భంగా ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి నరరూప రాక్షసుడని, ప్రతిపక్షంలో ఉండగా ఎన్నికల్లో లబ్ధి కోసం సొంత కుటుంబ సభ్యులే వివేకానందరెడ్డిని హత్య చేశారని అన్నారు. ఆ హత్యను తెలుగుదేశం పార్టీ చేయించిందని దుష్ప్రచారం చేయించి ప్రజల్లో సింపతి పొంది జగన్ రెడ్డి సీఎం అయ్యారని అన్నారు. విశాఖపట్నం విమానాశ్రయంలో కోడి కత్తి డ్రామా ఆడి అది కూడా తెలుగుదేశం పార్టీ చేయించిందని విష ప్రచారం చేసి ప్రజలలో సానుభూతి పొందారన్నారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జగన్‌ని మించిన నటుడన్నారు. నియోజకవర్గంలో ల్యాండ్, శాండ్, మైన్,వైన్ మాఫియాతో కోట్ల కొల్లగొడుతూ..పైకి ఏమీ తెలియని అమాకుడిలాగా నటిస్తున్నారని అన్నారు.వైసీపీ నేతల డ్రామాలన్నీ ప్రజలకు తెలిసిపోయాయన్నారు.ఎన్నికలు ఎప్పుడూ జరిగినా టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని డాక్టర్‌చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,వార్డ్ అధ్యక్షుడు వీరాంజనేయులు,మరియు జనసైనికులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీ కార్పోరేషన్ నిర్వీర్యం

- బీసీలకు మంచి చేయాలనే తపన ఉన్న నాయకుడు చంద్రబాబు...
- బీసీ భవన్ నిర్మాణం కొనసాగించకపోగా బీసీ భవన్ శిలాఫలకాలను ధ్వంసం చేసి చేతులు దులుపుకున్న అనిల్ కుమార్..
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్




**నెల్లూరు (చైతన్యరథం):** "బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం" నినాదంతో నెల్లూరు మిని బైపాస్ రోడ్డు, మహేశ్వరి–పరమేశ్వరి కళ్యాణ మండపం నందు కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, షేక్ అబ్దుల్ అజీజ్ ,నరసింహ యాదవ్, లతో కలిసి పాల్గొన్న బీద రవిచంద్ర తదితరులు హజరైయ్యారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లడుతూ... టిడిపి అందించిన ప్రోత్సాహం వల్లనే సుదీర్ఘకాలం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నాను. నిమ్మల కిష్టప్ప, నరసింహయాదవ్ వంటి బీసీ నేతలకు సైతం టిడిపి ప్రోత్సహించి అవకాశాలను ఇచ్చింది. బలహీనవర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనతోనే చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవన్లు నిర్మించారు. బీసీ ల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుపరచి బీసీ లు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేశారు. బీసీ లకు మంచి చేయాలనే మనసు.. చేసే తపన ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఆయన అండతోనే మన జిల్లాకు బీసీ భవన్ సాధించు కున్నాం. నెల్లూరు నుంచి మంత్రి అయిన అనిల్ కుమార్ జిల్లాలో బీసీ భవన్ ను నిర్మించలేక పోయారు. గొప్ప శాఖకు మంత్రిగా ఉండి కూడా ఆయన వల్ల జిల్లాకు, బీసీ వర్గాలకు ఒరిగిందేమీ లేదు. తాను నిర్మించకపోగా చంద్ర బాబునాయుడు నగరం నడిబొడ్డులో నిర్మించ తలపెట్టిన బీసీ భవన్ శిలాఫలకాల్ని దగ్గరుండి పగలగొట్టించారు అనిల్ కుమార్. నాలుగు న్నరేళ్లలో నెల్లూరులో బీసీ భవన్ ను నిర్మించలేని అసమర్థుడు జగన్ రెడ్డి. బీసీలకు సమస్యలు ఎదురైనా, ఏమైనా అడిగినా పట్టించుకునే నాథుడు ఈ ప్రభుత్వంలో ఒక్కడూ లేడు. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే నాలుగేళ్లలో ఒక్కరూ మాట్లాడలేదు. రూ.75 వేలకోట్ల బీసీ నిధులు దారిమళ్లిస్తే ఒక్క బీసీ మంత్రి కూడా నోరెత్తలేదు. బీసీ లకు జరుగుతున్న ద్రోహం పైనే నేడు మన సదస్సులో తీర్మానం గా ప్రవేశపెడుతున్నాం.

**వివిధ సమస్యలు అజెండా గా తీర్మానం...**

నెల్లూరు నగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో టిడిపి నెల్లూరు జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నమ్మకద్రోహం పై కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్ లు హాజరయ్యారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అనేక తీర్మానాలను ప్రవేశపెట్టారు..

**బీసీలను గుర్తించిన ఏకైక పార్టీ టీడీపీ : నిమ్మల కిష్టప్ప**

ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బీసీ లు ఇంకా అభివృద్ధి చెందాలి. దీనికి ప్రభుత్వాల తోడ్పాటు ఉండాలి... ఎవరి నాయకత్వంలో బీసీ లు అభివృధి చెందారో, ఎవరి నాయకత్వంలో బీసీ లు వెనుకబడ్డారో అందరూ ఆలోచించాలి... బీసీ నాయకులను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. 18 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు..ఎన్ని తప్పులైనా చేయండి. కానీ నా నాయకత్వాన్ని సమర్థించండి అని వైసీపీ నాయకులను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారు. అని అన్నారు.

**ఆధరణ పథకాన్ని రద్దు చేయడం దారుణం : అబ్దుల్ అజీజ్**

టీడీపీ హయాంలో చేతి వృత్తుల వారి స్వయం ఉపాధి పెంచడానికి ఆదరణ పథకాన్ని తీసుకుని వచ్చాం. ఆధునిక పరికరాలు అందించాం.. వైసీపీ వారు పని ముట్లను తుప్పు పట్టించారే తప్ప ప్రజలకు ఇవ్వలేదు. బీసీ కులాలు అన్ని కలిసి పూల తోట లా అందంగా కనిపించాలి. అందరం కలిసి కట్టుగాపనిచేయాలి. బీసీలకు ప్రాంతాల వారీగా వేర్వేరు సమస్యలు ఉన్నాయి. బీసీ లకు అండగా టీడీపీ ఉంటుంది. బీసీలకు ఎప్పుడు అందుబాటులో నాయకుడు చంద్రబాబు. పార్టీనేత లకే అందుబాటులో ఉండని నాయకుడు జగన్ మోహన్ రెడ్డి. రాక్షస ప్రభుత్వాన్ని ఎదిరించే పార్టీ టీడీపీ మాత్రమే. రాక్షస ప్రభుత్వాన్ని ఎదుర్కునేందుకు అఖిల పక్షాలు ముందుకు వచ్చాయి.. చంద్రబాబు నాయుడు అవసరం రాష్టానికి ఉంది.... అందరం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని బీసీ ల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం..ఈ కార్యమానికి 13 కులసంఘులు , 5 బీసీ సంఘాలు , 6 రాజకీయ పార్టీలు హాజరు అయ్యారు.

# భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలి

**- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**మైలవరం (చైతన్యరథం):** రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి 11 క్లస్టర్ 51 యూనిట్ లో నిర్వహించారు. ఈ మాట్లాడుతూ, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని అన్నారు. టీడీపీ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. ఇంద్రాణి టవర్స్ లో ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేశారు.

వైసీపీ పాలనలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సీఎం జగన్ నిరంకుశ విధానాలతో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించారన్నారు. సీఎం జగన్‌కు సంపద సృష్టించడం చేతగాక.. ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధికి శిలాఫలకాలు వేసుకోవడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. జగన్ కావాలని ప్రజలు ఎవరూ కోరుకోవడం లేదని, మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు ఎదురు బు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు నర్రా వాసు, సాధనాల ప్రసాదరావు, గూడపాటి పద్మ శేఖర్, రంగినేని నరేంద్రబాబు, కొమ్మినేని రామారావు, జాలిపర్తి గోపాలకృష్ణ, నర్రా క్రాంతి, ఇరుగులపాటి దిలీప్ కుమార్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించిన నీచుడు జగన్ రెడ్డి

- నాడు ఏపీ వైద్యరంగంపై నమ్మకం లేదంటూ కోడికత్తి డ్రామాలు
- నేడు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామంటూ కారు కూతలు
- జగన్ ప్రభుత్వంపై నమ్మకం లేక వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న కేబినెట్ మంత్రులు
- చంద్రబాబు అనారోగ్య విషయంలో జగన్ రెడ్డి విష ప్రచారం
- మండిపడ్డ తెలుగుయువత నేత బండారు వంశీ



**గుంటూరు (చైతన్యరథం):** ఏపీ వైద్య రంగాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన నీచుడు జగన్ రెడ్డి అని, వైద్యాఆరోగ్య రంగంలో దేశంలోనే తాము విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని ముఖ్యమంత్రి బహిరంగ ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అని తెలుగుయువత నేత బండారు వంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన దుయ్యబట్టారు. రూ.1000కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించలేని దద్దమ్మ ప్రభుత్వం.. తామే వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినట్లు డబ్బా కోట్టుకోవడం విచిత్రంగా ఉందన్నారు. ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించకపోతే నవంబర్ 27 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలు నిలిపివేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు పంపించడం సిగ్గుచేటు కాదా? అని నిలదీశారు. తనకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పక్క రాష్ట్రాలకు (హైదరాబాద్) వెళ్లి మరీ వైద్యం చేయించుకుంటున్నారని సీఎం జగన్ ఇటీవల జరిగిన బహిరంగ సభలో వ్యాఖ్యానించడం హస్యాస్పదంగా ఉందన్నారు. లేని కోడికత్తి గాయానికి వైద్యం కోసం నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ రెడ్డి 25 అక్టోబర్ 2018లో హైదరాబాద్ ఎందుకు వెళ్లారో కూడా చెప్పాలన్నారు. ఆనాడు ఏపీ వైద్యులను చులకన చేస్తూ పక్కరాష్ట్రాలకు పరిపోయిన జగన్... నేడు చంద్రబాబు పొందుతున్న వైద్యం విషయంలో తప్పుడు ప్రకటనలు చేయడం దుర్మార్గమన్నారు.

రాష్ట్ర మాజీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ 2021 నంబర్ 11, 29వ తేదీల్లో అస్వస్థతకు గురైతే హెల్త్ చెకప్ కోసం హైదరాబాద్ వరకు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి చెప్పినట్లు ఏపీ వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకోస్తే పక్కరాష్ట్రాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందో మాజీ గవర్నర్ ను అడిగి తెలుసుకుంటే బాగుంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలోని మంత్రులు, నాయకులు ఇక్కడ ఉన్న వైద్య సేవలపై నమ్మకం లేక హైదరాబాద్ వెళ్లి వైద్య సేవలు పొందే పరిస్థితులు ఎందుకు కల్పించారో జగన్ రెడ్డి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. జూలై 13 – 2020 లో వైసీపీ నేత అంజాద్ భాషాకు కరోనా వస్తే హైదరాబాద్ పారిపోయి చికిత్స తీసుకుంది నిజం కాదా? అని ప్రశ్నించారు.

జగన్ కేబినెట్ లో మంత్రిగా పనిచేసిన బాలినేని శ్రీనివాస్‌రెడ్డి 5 ఆగష్టు 2020లో హైదరాబాద్‌లో చికిత్స చేయించుకోలేదా? నోటిదూల మంత్రి అంబటి రాంబాబు 15 డిసెంబర్ 2020న కరోనా వస్తే హైదరాబాద్ కు ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలన్నారు. 23 సెప్టెంబర్ 2022న వైసీపీ మంత్రి పినేపి విశ్వరూప్ ముంబాయిలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్నది వాస్తవం కాదా? ఏపీలోని వైద్య రంగంపై నమ్మకం లేకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. మరో మంత్రి ఆర్. కే రోజా తన అన్న జగన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏపీలోని వైద్యరంగంపై నమ్మకం లేక 29 మార్చి 2021న చెన్నై వెళ్లి మరీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. మంత్రి బొత్స సత్యానారాయణ హైదరాబాద్‌లో బైపాస్ సర్జరీ చేయించు కుని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని, జగన్ ప్రభుత్వంలోని వైద్యరంగాన్ని బొత్స సత్యానారాయణ ఎందుకు నమ్మడం లేదో చెప్పాలన్నారు. ప్రతిపక్షాలను నోటికొచ్చినట్లు బూతులు తిట్టే బూతుల మంత్రి కోడాలని నాని సైతం జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులు జీర్ణించుకోలేక 19 నవంబర్ 2022న హైదరాబాద్ వెళ్లి వైద్యం చేయించుకున్నారు. కిడ్నీలో రాళ్లు వస్తే వైద్యం అందించలేని స్థితికి ఏపీ వైద్య రంగం దిగజార్చింది మీరు కాదా? అని వంశీ నిప్పులు చెరిగారు. వైద్యం రంగంలో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులు చూసి తట్టుకునే శక్తి లేని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మరో ముందడుగు వేసి ప్రత్యేక హెలీకాప్టర్ లో హైదరాబాద్ పారిపోవడం నిజం కాదా? అని బండారు వంశీ నిలదీశారు.

**జగన్ ప్రభుత్వంపై నమ్మకం లేక పక్క రాష్ట్రాలకు వెళ్లి వైద్యం పొందిన వైసీపీ ఎమ్మెల్యేలు :**

1. 3 ఆగష్టు 2020న కరణం బలరామ్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లో చికిత్స చేయించుకున్నారు
2. 1 సెప్టెంబర్ 2023న కొండేటి చిట్టిబాబు బ్రైయిన్ స్ట్రోక్ కారణంగా హైదరాబాద్ లో చికిత్స చేయించుకున్నారు
3. 22 జూన్ 2020న వల్లభనేని వంశీ మొహాలి చికిత్స చేయించుకున్నారు

**జగన్ ప్రభుత్వంపై నమ్మకం లేక పక్క రాష్ట్రాలకు వెళ్లి వైద్యం పొందిన వైసీపీ ఎంపీలు :**

1. విజయసాయిరెడ్డి విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లో చికిత్స చేయించుకున్నారు
2. 9 సెప్టెంబర్ 2020న వైసీపీ ఎంపీ వంగా గీత హైదరాబాద్ లో వైద్యం చేయించుకున్నారు
3. బల్లి దుర్గా ప్రసాద్ వైద్యం కోసం చెన్నై వెళ్లిన ప్రాణాలు దక్కకపోవడం బాధాకరం
4. ఆర్ క్రిష్టయ్య 14 సెప్టెంబర్ 2022న అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందారు
5. 13– 11– 2021 పిల్లి శుభాష్ చంద్రబోస్ వైద్యం కోసం ఢిల్లీ ఎందుకు వెళ్లాల్సి వచ్చింది?
6. అరకు ఎంపీ బొడ్డేటి మాధవీ ఢిల్లీలో 13 సెప్టెంబర్ 2021న చికిత్స తీసుకున్నారు
7. చిత్తురూ ఎంపీ రెడ్డప్ప ఢిల్లీలో 13 సెప్టెంబర్ 2021న చికిత్స తీసుకున్నారు.

# రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**భోపాల్, రాయ్‌పూర్:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు ఓటింగ్ నమోదైంది. శుక్రవారం పోలింగ్ సమయం ముగిసేటప్పటికి 71.16 శాతం ఓట్లు పోలయ్యాయి.

ఛత్తీస్‌గఢ్‌లో కూడా రెండో విడతలో భాగంగా పోలింగ్ సమయం ముగిసేటప్పటికి 68.15 శాతం పోలింగ్ నమోదైంది. ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడికానున్నాయి.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మధ్యప్రదేశ్‌లో తొలుత పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రంలోని మొత్తం 230 స్థానాలకు ఒకే ఒకే విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. 2,534 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 252 మంది మహిళలు నిలిచారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు బారులు తీరి సాయంత్రం 6 గంటలవరకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలో 5,60,58,521 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. వారిలో పురుష ఓటర్లు 2.88 కోట్లు కాగా, మహిళా ఓటరు 2.72 కోట్లుగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 వేల 626 పోలింగ్ కేంద్రాలను



ఏర్పాటు చేశారు. కొత్తగా 22 లక్షల 36 వేల మంది యువత ఓటు హక్కు వినియోగించుకున్నారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రంలో మొత్తం 90 నియోజకవర్గాలు ఉండగా, ఈనెల 7న తొలిదశలో 20 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 70 నియోజకవర్గాలకు రెండో దశలో శుక్రవారం ఎన్నికలు జరిగాయి. వీటిలో 40 జనరల్, 17 ఎస్టీ, 9 ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్, ఉపముఖ్యమంత్రి టీఎస్ సింగ్ దేవ్, ఎనిమిది మంది మంత్రులు, నలుగురు ఎంపీలు సహా కాంగ్రెస్ నుంచి రాజకీయ ఉద్దండులు పలువురు రెండోదశలోనే తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు.

## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్, ఐదుగురు ఉగ్రవాదులు హతం

**జమ్మూ:** జమ్మూ కశ్మీర్ లో చేపట్టిన యాంటీ టెర్రర్ ఆపరేషన్లో ఇవాళ అయిదుగురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. సరిహద్దు భద్రతా దళ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజులుగా జమ్మూ కశ్మీర్ లో భారత్, పాక్ సరిహద్దు వెంబడి సైనికులు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సర్చ్ చేస్తుండగా కుల్గాం జిల్లాలో ఓ ఇంట్లో ఉన్న ఉగ్రవాదులు సైన్యంపై కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో సైన్యానికి, టెర్రరిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో భారత సైన్యం టెర్రరిస్టులను అంతమొందించింది. "ఐదుగురు ఉగ్రవాదులను కుల్గామ్ పోలీసులు, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్ మట్టుబెట్టాయి. వారి నుంచి విధ్వంస కర ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. ఆపరేషన్ చివరి దశలో ఉంది" అని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. వీరంతా లష్కర్ ఇ తైబా గ్రూపుకు చెందినవారుగా పోలీస్ అధికారి తెలిపారు. గ్రవాదులు తప్పించుకోకుండా భద్రతా దళాలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. కుల్గామ్‌లోని దమ్‌హాల్ హంజి పోరా ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని కాశ్మీర్ జోన్ పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని సమాచారంతో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ నిర్వహించాయని వెల్లడించారు. ఉగ్రవాదుల కదలికల్ని గుర్తించి శుక్రవారం తెల్లవారు జామున తుపాకులతో కాల్పులు జరిపినట్లు వివరించారు. అక్టోబర్‌లో కుల్గామ్‌లో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు . వీరికి మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ హిజ్బుల్ ముజాహిదీన్‌తో సంబంధాలున్నాయని పోలీసులు తెలిపారు.



# డీప్ ఫేక్‌పై ప్రధాని మోడీ ఆందోళన..అతిపెద్ద ముప్పు అని వ్యాఖ్య



**ఢిల్లీ:** ప్రస్తుతం భారత వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పులలో డీప్‌ఫేక్ ఒకటని, ఇవి సమాజంలో గందరగోళాన్ని గురి చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ దీపావళి మిలన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ... కొత్త టెక్నాలజీలతో పెరుగుతున్న సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. డీప్‌ఫేక్‌ల కోసం కృత్రిమ మేధస్సును దుర్వినియోగం చేసే విషయంలో పౌరులు, మీడియా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో డీప్‌ఫేక్‌లు ఎన్నికల ప్రజాస్వామ్య సమగ్రతకు సవాళ్లను విసురుతున్నాయని.. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు, ఫొటోలు నకిలీవా, నిజమైనవా అని గుర్తించడం కష్టమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని క్రియేట్ చేసిన చిత్రాలు, నకిలీ వీడియో క్లిప్‌లు, ఫేక్ వాయిస్‌ఓవర్‌ల వంటి డీప్‌ఫేక్‌ల బెదిరింపులను సమాజం రానున్న రోజుల్లో ఎదుర్కోనుందని చెప్పారు. ప్రధాని గర్బా నృత్యం చేస్తున్నట్లు ఓ ఫేక్ వీడియో వచ్చిందని.. తాను చిన్నప్పటి నుంచి గర్బా ఆడలేదని తెలిపారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ అయినప్పుడు వార్నింగ్ ఇవ్వాలని చాట్ జీపీటీ బృందాన్ని కోరినట్లు ప్రధాని తెలిపారు. నటి రష్మికకు చెందిన డీప్ ఫేక్ వీడియో నెట్టింట వైరల్ గా మారిన విషయం తెలిసిందే. తాజాగా బాలీవుడ్ నటులు కాజోల్, కత్రినా కైఫ్ కూడా డీప్ ఫేక్ బారిన పడ్డారు. అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలపై సోషల్ మీడియా సీఈవోలకు గైడ్ లైన్స్ జారీ చేసింది. మార్ఫింగ్ ఫొటోలపై కంప్లైంట్ అందిన రోజున్నరలో వాటిని పూర్తిగా తొలగించాలని సోషల్ మీడియాను కేంద్రం ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని డీప్ ఫేక్ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేశారు.

## గృహలక్ష్మీ పథక లబ్ధిదారుల్లో మైసూరు చాముండేశ్వరీ అమ్మవారు

**బెంగళూరు:** కర్ణాటక లో మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'గృహలక్ష్మి' పథకం లబ్ధిదారుల జాబితాలో సాక్షాత్తూ మైసూరు చాముండేశ్వరి అమ్మవారు కూడా ఉండనున్నారు. మహిళా శక్తికి ప్రతీక అయిన చాముండేశ్వరి దేవి కి కూడా నెలకు రూ.2వేల చొప్పున ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పార్టీ మీడియా విభాగం ఉపాధ్యక్షుడు దినేశ్ గోలిగౌడ శుక్రవారం వెల్లడించారు. 'గృహలక్ష్మి' పథకం కింద అమ్మవారికి కూడా నెల నెలా డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తాను లేఖ రాసినట్లు దినేశ్ పేర్కొన్నారు. "నా లేఖకు డిప్యూటీ సీఎం తక్షణమే స్పందించారు. ప్రతి నెలా చాముండేశ్వరి దేవి ఆలయ బ్యాంకు ఖాతాకు రూ.2వేలు జమ చేయాలని మహిళ్ళ శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్‌ను ఆదేశించారు" అని ఎమ్మెల్సీ దినేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇదీ చదవండి: కర్ణాటకలో కాంగ్రెస్ మోడల్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది: మంత్రి హరీశ్‌రావు ఎన్నికల గ్యారంటీల్లో ఒకటైన 'గృహలక్ష్మి' పథకాన్ని కర్ణాటక సర్కారు ఈ ఏడాది ఆగస్టు 80న ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెల నెలా రూ.2వేల చొప్పున జమ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైనే లబ్ధిదారులకు ఈ పథకాన్ని




అందిస్తున్నారు. కాగా... కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన ఈ 'గ్యారంటీకి విశేష స్పందన లభించడంతో తాజాగా ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ హస్తం పార్టీ ఇదే గ్యారంటీని తమ ప్రచారాస్త్రంగా మలుచుకుంది. వచ్చేఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా 'గృహలక్ష్మి'ని అమలు చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికలు...పేదల ఓట్లు చుట్టూనే రాజకీయం

**న్యూఢిల్లీ:** ఐద రాష్ట్రాల ఎన్నికల్లో ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయింది. ఇక రాజస్థాన్‌లో ఈనెల 25వ తేదీన, తెలంగాణలో ఈనెల 30వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల సరళిని గమనిస్తే పేదల ఓట్ల శక్తి చుట్టూనే రాజకీయాలు నడిచాయి. 2014 నుండి గమనిస్తుంటే మోడీ చరిస్మా, హిందూత్వ అజెండా చుట్టూ ఎన్నికలు జరగగా ఈసారి మాత్రం పేదల సంక్షేమం, వారి అభివృద్ధేనే ప్రధాన అజెండాగా ఉంది. ముఖ్యంగా కర్నాటక ఎన్నికల్లో బిజెపికి తగిలిన ఎదురుదెబ్బతో ఈ ఎన్నికల్లో అజెండా మారిపోయింది. ఈ ఐదు రాష్ట్రాల్లో నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రధాన శక్తిగా పోటీ పడుతోంది. చత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లో అధికారంలో ఉండగా తెలంగాణా, మధ్యప్రదేశ్‌లో ప్రతిపక్షంగా పోటీలో ఉంది. అయితే కర్నాటక అనుభవంతో కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక పథకాలనే ప్రధాన అజెండాగా ఈ రాష్ట్రాల్లో ఎన్నికల్లో దిగింది. దీంతో బిజెపి కూడా తప్పనిసరయి మహిళలు, యువతను ఆకట్టుకునేందుకు సంక్షేమ పథకాలను ప్రకటించింది.

### కర్నాటక ఎన్నికల ఫలితాల ప్రభావం

కర్నాటక ఎన్నికల్లో అధికారపక్షంగా ఉన్న బిజెపి అభివృద్ధి, హిందూత్వ అజెండాను ముందుకు తెచ్చింది. దానికి తోడు ప్రధాని మోడీ చరిస్మాను ప్రధానంగా ప్రచారంలో పెట్టారు. స్థానిక నాయకత్వాన్ని పక్కనపెట్టి మోడీనే అంతా తానై ప్రచారం నిర్వహించారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను అర్ధం చేసుకొని పేదలకు ఉపశమనం కల్గించే పథకాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా రైతులకు రుణమాఫి, మహిళలకు నెలకు రెండు వేల రూపాయల నగదు, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి ప్రజాకర్షక పథకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీంతో జెడి(ఎస్)ను సైతం పక్కన నెట్టి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీతో




ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కర్నాటక ఎన్నికల ప్రభావం ఇప్పుడు ఐదు రాష్ట్రాల ఎన్నికలపై పడింది.

### పేదల ఓట్లను ఆకర్షించడమే ప్రధాన అజెండా

ఇటీవల కాలంలో ప్రజా సమస్యలు పెద్ద ఎత్తున రంగం మీదకు వచ్చాయి. తొమ్మిదేళ్ల ఎన్డీయే పరిపాలన తర్వాత సామాన్యులకు సమస్యలు పెరిగాయనే భావన వ్యక్తమౌతోంది. ముఖ్యంగా అధిక ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ పంటలకు ధరలు లేకపోవడం, ప్రజావైద్యంపై ఖర్చు తగ్గిపోవడం, విద్యా రంగంలో మౌళిక వసతులు లేకపోవడం అనే సమస్యలు ముందుకు వచ్చాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకే కొమ్ముకాస్తోందని, జరిగిన అభివృద్ధి అంతా పై వర్గాలే అనుభిస్తున్నారని, మరోవైపు సామాన్యులు అనేక రకాల సమస్యలతో సతమతమౌతున్నారనే అంశాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బాగా తీసుకెళ్లింది. దీంతో ప్రజలు కర్నాటకలో ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకతను పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కల్గించేలా ప్రకటించిన ప్రజాకర్షక పథకాలు వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. కర్నాటక ఎన్నికల ఫలితాలతో ఇపుడు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లోనూ ఇదే రకమైన అజెండాను కాంగ్రెస్ పార్టీ ముందుకు తెచ్చింది. అధికారంలో ఉన్న చత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లోనూ ఇప్పటికే కొన్ని ప్రజాకర్షక పథకాలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ ఎన్నికల్లో మరి కొన్ని కొత్త పథకాలను ప్రకటించాయి. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ చిరంజీవి పథకం పేరుతో 25 లక్షల వరకు వైద్య ఖర్చుల భరిస్తామని, రిటైరైన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, సామాజిక భద్రతా చర్యలు చేపడతామని హామీలు కురిపించారు. మరోవైపు చత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్ భఘేల్ కూడా రైతులకు మెరుగైన కనీస మద్దతు ధరలు ఇస్తామని, రైతులు, సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపులకు రుణాలు రద్దు చేస్తామని, విద్యార్ధులకు ఆర్ధిక సహకారం అందజేస్తామని హామీలనిచ్చారు. ఇక మధ్యప్రదేశ్, తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నినాదాలనే ఇచ్చింది. ఇటువంటి ప్రజాకర్షక పథకాలనే ప్రకటించింది. కాంగ్రెస్ ధాటిని తట్టుకునేందుకు మధ్యప్రదేశ్‌లో బిజెపి కూడా మహిళలకు లాడ్లీ బెహనా పేరుతో మహిళలకు 1250 రూపాయలు ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టారు. గత తొమ్మిదేళ్ల కాలంలో ప్రధాని మోడీ కూడా ఉజ్వల ఎల్‌పిజి స్కీమ్, పిఎం అవాస్ మోజన, గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి ప్రజాకర్షక పథకాలను అమలు చేసినప్పటికీ మోడీ అంటే మౌళిక సదుపాయాల అభివృద్ధి అని, కార్పొరేట్లను మరింత పెద్దోళ్లను చేయడమనే ముద్ర పడిపోయింది.

### పని చేయని హిందుత్వ అజెండా

2014 నుండి ఎన్‌ఆర్‌సి, గోవధ,హిజాబ్ లాంటి అనేక నినాదాలతో హిందూత్వ అజెండాను ముందకు తెచ్చి ఎన్నికల్లో లాభపడిన బిజెపికి ఈసారి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఆ నినాదం పని చేయడం లేదు. వ్యవసాయరంగ సమస్యలు, అధిక ధరలు, విద్యా,వైద్య సౌకర్యాలు లాంటి అంశాలే ప్రధాన అజెండాగా ఉన్నాయి. బిజెపి కూడా ఈ అంశాల చుట్టూనే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌నేతలైన కమల్‌నాథ్, భఘేల్, గెహ్లోత్‌లు హిందూ వ్యతిరేకలుగా ముద్ర పడలేదు. అంతకుముంచి వారు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లగలిగారు. దీంతో ఈ ఎన్నికల్లో హిందూత్వ అజెండా సైలెంట్ అయిపోయింది.

# పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించకుండా అడ్డుకుంటున్న హమాస్: నెతన్యాహు

గాజాలో సాధారణ పౌరుల మరణాలను తగ్గించేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలు హమాస్ తీవ్రవాదుల వైఖరితో ఫలించడం లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించకుండా హమాస్ తీవ్రవాదులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే యుద్ధంలో పెద్దఎత్తున పౌర మరణాలు చోటుచేసుకుం టున్నాయి. సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లా డుతూ.. తమ సైన్యం గాజాలో పౌరులను రక్షిం చేందుకు చేయగలిగినదంతా చేస్తోందని తెలిపారు. అయితే.. ప్రాణనష్టాన్ని తగ్గించడానికి చేసిన ప్రయ త్నాలు ఫలించలేదని చెప్పారు. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడికి ప్రతీకారంగా వేల మంది పాలస్తీనీ యన్లను చంపడం.. కొత్త తరంలో ద్వేషాన్ని పెంచు తుందా? అని ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు నెతన్యాహు ఈ మేరకు స్పందించారు.

పౌర మరణాలు విషాదకరం. వాస్తవానికి.. ఇలాం టి ఘటనలు



సంభవించకూడదు. ఎందుకంటే.. ప్రస్తు త విపత్కర పరిస్థితుల్లో పౌరులకు ఎటువంటి హాని కలగకుండా ఉండేందుకుగానూ చేయగలిగినదంతా చేస్తున్నాం. హమాస్ ఉగ్రవాదులే వారిని ముప్పు ముంగిట ఉంచుతున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. పౌర మరణాలను నివారించేందుకు.. ముందస్తు హెచ్చరికగా కరపత్రాలు చేరవేస్తున్నాం. యుద్ధక్షేత్రం నుంచి తరలివెళ్లాలని సెల్ఫోన్ ద్వారా సమాచారం అందిస్తున్నాం. దీంతో చాలా మంది వెళ్లిపోయారు' అని తెలిపారు. ఇటీవల దక్షిణ గాజాలోని పౌరులను కూడా స్వీయ భద్రత కోసం ఖాళీ చేయాలంటూ ఇజ్రాయెల్ కరపత్రాలను జారవిడిచిన విషయం తెలిసిందే. అయితే.. వారిని ఎక్కడికి తరలివెళ్లాలని సూచించిందో స్పష్టంగా తెలియలేదు.

యుద్ధం ప్రారంభంలోనూ.. ఉత్తర గాజాలోని పౌరులను దక్షిణం వైపు వెళ్లమని ఇజ్రాయెల్ సూచించింది. దీంతో లక్షల మంది పాలస్తీనీయన్లు తరలివెళ్లారు. అప్పటికే గాజాను దిగ్బంధం చేయడంతో స్థానికంగా మానవతా సంక్షోభం తలెత్తింది. ఆహారం, నిత్యావసరాలు, ఔషధాలు, ఇంధనం తదితరాల కొరతతో గాజావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల్లో పరిస్థితి దిగజారింది. మరోవైపు ఇజ్రాయెల్ బలగాలు. గాజాలో దాడులు, తనిఖీలు కొనసాగిస్తున్నాయి. గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్-షిఫా కింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇదిలా ఉండగా.. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న భీకర దాడుల్లో ఇప్పటివరకు 11,500 మందికి పైగా పౌరులు మృతి చెందినట్లు నివేదికలు వస్తున్నాయి.

# అంతర్జాతీయ చట్టాలు అమలు చేయండి

**ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో భారత్ కీలక సూచన**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం.. భారత్ కీలక సూచన చేసింది. ఇరు దేశాల మధ్య భీకర యుద్ధం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ యుద్ధంలో సామాన్య ప్రజలు మహిళలు, చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా గాజాపై ఇజ్రాయెల్ భీకరదాడులతో అక్కడ మారణహోమం జరుగుతోంది. ఈ నరమేధంలో ఎంతో మంది అమాయక ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని ప్రపంచ దేశాలు ఆవేదన చెందుతున్నాయి. ఇరు దేశాలు వీలైనంత త్వరగా యుద్ధం ఆపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

అయితే హమాస్ను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతున్న వేళ భారత్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజల మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ చట్టాలు అమలు చేయాల్సి ఉందని సూచించింది. ఇరు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గాలని పేర్కొంది. అదే విధంగా పాలస్తీనా ప్రజలకు మానవతా సాయం



పంపే విషయంపై భారత్ ఆలోచిస్తోందని విదేశాంగ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ వెల్లడించారు. గాజా సిటీలోని అల్-షిఫా ఆస్పత్రిలో ఇజ్రాయెల్ ఆపరేషన్పై ఆయన మాట్లాడుతూ.. సమస్య ఒక్క అల్-షిఫా ఆస్పత్రి గురించి కాదని,అంతర్జాతీయ చట్టాలు అమలు చేసి ప్రజల మరణాలను నివారించాలని భారత్ భావిస్తోందని అన్నారు.

## హైడ్రోజన్ రైళ్ల ట్రయల్ రన్‌కు సౌదీ అరేబియా ఆమోదం

హైడ్రోజన్ రైళ్ల ట్రయల్ రన్ కు సౌదీ అరేబియా ఆమోదం తెలిపింది. హైడ్రోజన్ రైళ్ల ట్రయల్ రన్ కు సౌదీ అరేబియా ఆమోదం తెలిపింది. ఈ మేరకు నిర్వహణ లైసెన్సును సౌదీ అరేబియా రైల్వే సీఈఓ బషర్ అల్-మాలికక్కు సౌదీ ట్రాన్స్పోర్ట్




జనరల్ అథారిటీ చైర్మన్ రుమైహ్ అల్-రుమైహ్ అందజేశారు. హైడ్రోజన్-ఆధారిత రైలు సున్నా- కార్బన్ ఉద్గారానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రసిద్ధి చెందింది. ఎటువంటి కర్బన ఉద్గారాలు లేకుండా రైళ్లను నడపడానికి అవసరమైన శక్తిని ఉత్పత్తి చేస్తున్నందున.. రైలు రవాణాలో హైడ్రోజన్ రైలు అత్యంత ప్రముఖమైన ఆవిష్కరణలలో ఒకటి అని అధికార యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపింది. రవాణా, లాజిస్టిక్స్ సేవలలో ఇది 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను 25 శాతం తగ్గించాలని సౌదీ లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొంది. సౌదీ గ్రీన్ ఇనిషియేటివ్ యొక్క లక్ష్యాలను సాధించడంలో కూడా ఇది సహాయపడుతుందన్నారు.

## ఫిలిప్పీన్స్‌లో 6.7 తీవ్రతతో భారీ భూకంపం..




ఫిలిప్పిన్స్‌లోని మిండనావో ప్రాంతంలో 6.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఫిలిప్పీన్స్‌లోని భారీ కట్టడాలు సైతం ఊగిపోయేలా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకారం భూకంప కేంద్రం 10 కి.మీ లోతులో ఏర్పడింది. అయితే ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి-ప్రాణనష్టం జరగకపోవడంతో ఫిలిప్పిన్స్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఫిలిప్పిన్స్ మిండనావో ప్రావిన్స్ లోని సారంగనికి నైరుతి దిశలో 29 కి.మీ దూరంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. అయితే జర్మన్ రీసెర్చ్ సెంటర్ భూకంప తీవ్రను 6.7గా అంచనా వేయగా పిసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం మాత్రం 7.2గా వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.14 గంటలకు ఎర్త్ క్వేక్ నమోదైంది. ఇదిలా ఉంటే మిండనావో ఫిలిప్పిన్స్ రెండవ అతిపెద్ద ద్వీపంలో దాదాపు 2.60 కోట్ల మంది నివాసం ఉంటున్నారు. దావో సిటీ, ఫిలిప్పిన్స్ లోని మూడవ అతిపెద్ద నగరం కాగా ఇది మిండనావో తీరంలో ఉంది. ప్రస్తుతానికి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకపోయినా మరోసారి భూకంపం వచ్చే ప్రమాదం ఉందని అప్పుడు ఆస్తినష్టం, ప్రాణనష్టం రెండూ జరిగే అవకాశం ఉందని ఫిలిప్పిన్స్ ఎర్త్ క్వేక్ సైన్స్ ఏజెన్సీ తెలిపింది.


# దుబాయ్‌లో భారీ వర్షంతో విమానాలు దారి మళ్లింపు

దుబాయ్‌లో భారీ వర్షంతో.. విమానాలు దారి మళ్లించబడ్డాయి, కొన్ని విమానాలు రద్దు చేయబడ్డాయి అధికారులు సమాచారం అందించారు. భారీ వర్షంతో యూఏఈ దెబ్బతింది, పసుపు హెచ్చరిక జారీ చేసింది.

యూఏఈలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. రస్ అల్ ఖైమాలో ప్రారంభమైన వర్షం వివిధ ఎమిరేట్స్‌కు విస్తరించింది. నగరంలో పలుచోట్ల నీటి ఎద్దడి నెలకొంది. ఈ నేపథ్యంలో యూఏఈ ప్రభుత్వం బయటకు వెళ్లే వారికి హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో యూఏఈలోని పలు ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌లను ప్రకటించింది. దుబాయ్ పోలీసులు కూడా తన మొబైల్ యాప్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు.

దుబాయ్‌లో భారీ వర్షం కారణంగా అనేక విమానాలు రద్దు చేయబడ్డాయి లేదా దారి మళ్లించబడినట్లు అధికారులు సమాచారం అందించారు.దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రతికూల వాతావరణం కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసింది. యుఎఇ కాలమానం ప్రకారం ఉదయం 10 గంటల నుండి 13 విమానాలను సమీప విమానాశ్రయాలకు మళ్లించారు. దుబాయ్ నుండి బయలుదేరాల్సిన ఆరు విమానాలు రద్దు చేయబడ్డాయి' అని దుబాయ్ విమానాశ్రయ అధికారులు తెలిపారు.ప్రయాణీకులకు అసౌకర్యాన్ని తగ్గించేందుకు ఎయిర్‌లైన్స్, కంట్రోల్ అధికారులు, ఇతర సేవా భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామని దుబాయ్ ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు.

మరోవైపు దుబాయ్ పాఠశాలలు వాతావరణం నేపథ్యంలో ఆన్‌లైన్ లెర్నింగ్‌కు ఆదేశించారు. అజ్మాన్, ఉమ్ అల్ ఖువైన్, రస్ అల్ ఖైమాలోని




అధికారులు కూడా రిమోట్ లెర్నింగ్ చేపట్టాలని ఆదేశించారు. NCMప్రకారం, శుక్రవారం ఉష్ణోగ్రతలు తగ్గుతాయని, రాత్రి, శనివారం ఉదయం వాతావరణం తేమగా ఉంటుంది. దేశంలోని పర్వత ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు 14°Cకి పడిపోతాయని, యూఏఈలోని అంతర్గత ప్రాంతాల్లో గరిష్టంగా 33°Cకి చేరుకోవచ్చని అంచనా వేశారు.

రోడ్లన్నీ జలమయం కావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దుబాయ్ విమానాశ్రయానికి వచ్చే ప్రయాణీకులు మెట్రో రైలు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తాజా ఫ్లైట్ అప్‌డేట్‌ల కోసం dubaiairports.ae వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిందిగా ప్రయాణీకులను అధికారులు కోరారు.

# చికాగో రైలు ప్రమాదం.. 40 మందికి గాయాలు

చికాగో ప్రయాణీకులతో వెళ్తున్న ఓ రైలు.. మంచు తొలగించే పరికరాల రైలును ఢీకొట్టింది. ఈ ఘటనలో దాదాపు 40 మంది గాయపడ్డారు. వారిలో కొందరు తీవ్రంగా గాయపడ్డారు. చికాగో ఫైర్ డిపార్ట్మెంట్ ప్రకారం, చికాగో ట్రాన్సిట్ అథారిటీ రైలు హోవార్డ్ CTA స్టేషన్ సమీపంలో నగరం నార్త్ సైడ్లో గురువారం ఉదయం 10.35 గంటలకు మంచు తొలగింపు పరికరాలపైకి దూసుకెళ్లింది.

ప్రమాదం జరిగిన సమయంలో రైలులో 31 మంది ప్రయాణీకులు, ఏడుగురు సీటీఏ ఉద్యోగులు ఉన్నారని అగ్నిమాపక శాఖ తెలిపింది. వారందరికీ గాయాలు అయ్యాయి మరియు గాయపడిన వారికి చికిత్స చేయడానికి 15 అంబులెన్స్‌లను సంఘటన స్థలానికి పిలిపించినట్లు చికాగో ఫైర్ డిపార్ట్‌మెంట్ రెండవ జిల్లా చీఫ్ రాబర్ట్ జురేవిచ్ తెలిపారు.

ఈ ఘటనలో నలుగురు చిన్నారులు సహా 38 మంది గాయపడ్డారు. 23 మందిని ఏరియా ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి



పరిస్థితి విషమంగా ఉంది, అయితే ఎవరికీ ప్రాణాపాయం లేదని అసిస్టెంట్ డిప్యూటీ చీఫ్ పారామెడిక్ కీత్ గ్రే చెప్పారు. రైలు ఆపరేటర్ అత్యంత తీవ్రంగా గాయపడ్డారని చికాగో సన్ టైమ్స్ నివేదించింది.